RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 204 ISSUE NO : 204 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శుక్రవారం, ఫిబ్రవరి, 6, 2026 Friday, February, 6, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## ట్రంప్ అణు మెలిక

**- 'న్యూ స్టార్ట్'లోకి చైనాను లాగే ప్రయత్నం**
**- నేటితో ముగియనున్న ఒప్పందం**

వాషింగ్టన్: ప్రపంచంలో అత్యధిక అణ్వాయుధాలున్న దేశాలు అమెరికా, రష్యా. ఈ రెండింటి వాటాయే దాదాపు 80శాతం. అందుకే గతంలో ఈ రెండు దేశాలు అనేక ద్వైపాక్షిక అణ్వాయుధ నియంత్రణ ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. వాటిలో కీలకమైంది న్యూ స్టార్ట్. ఈ వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం గడువు గురువారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో రెండు దేశాలు కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకుంటాయా, రద్దు చేసుకుంటాయా..అన్న చర్చ మధ్య మరో కీలక అంశం తెరపైకి వచ్చింది. అదే న్యూ స్టార్ట్‌లోకి చైనా కూడా చేరాలని ట్రంప్ చేస్తున్న ప్రతిపాదన. మరిందుకు డ్రాగన్ అంగీకరిస్తుందా..?

## ప్రజాపాలన అందిస్తుంటే..
# విషం చిమ్ముతున్నారు

**అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశాం**

**- పదేళ్లలో బిఆర్ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు**
**- కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్**



**కరీంనగర్,ఫిబ్రవరి 5,తెలంగాణ దిశ :** ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని పరోక్షంగా కెసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి.పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు.



ఐరాస బకాయిల చెల్లింపులో..
## భారత్ రికార్డ్

**- ఐక్యరాజ్యసమితి ఆనర్ రోల్ లో భారత్**
**- ఆర్థిక సంక్షోభంలో ఐరాసకు అండగా న్యూఢిల్లీ**
**- ముప్పై రోజుల్లోపే నిధుల జమ పూర్తి**
**- స్టాట్యూ ఆఫ్ యూనిటీ క్విజ్‌తో గుర్తింపు**

ఢిల్లీ,: అంతర్జాతీయ వేదికపై భారత్ మరోసారి తన బాధ్యతాయుతమైన వైఖరిని చాటుకుంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఐక్యరాజ్యసమితిని ఆదుకునేందుకు తన 2026 ఏడాది బకాయిలను భారత్ సకాలంలో చెల్లించింది. మొత్తం 35.187 మిలియన్ డాలర్లను (సుమారు రూ. 290 కోట్లు) జమ చేయడం ద్వారా ఐరాస ప్రకటించే ప్రతిష్టాత్మక ఆనర్ రోల్ జాబితాలో భారత్ చోటు దక్కించుకుంది.



## ఈటెల మౌనం వెనుక అర్థం ఏమిటి..?

**హుజూరాబాద్,తెలంగాణ దిశ:** "హుజూరాబాద్ గడ్డ నాది, నా గడ్డపై ఎవరిని అడుగుపెట్ట నివ్వను, అడుగుపెట్టి నాది అంటే చూస్తూ ఊరుకోను" అన్న ఈటెల రాజేందర్ ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో అంటి అంటన్నట్లుగా, ముట్టిముట్టనట్టుగా ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటని కార్యకర్తల్లో జోరుగా చర్చ జరుగుతోంది. రెండు దశాబ్దాల పాటు హుజూరాబాద్ నియోజకవర్గంలో పాతుకుపోయిన ఈటల ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికలను పట్టించుకోకపోవడం వెనుక మోనం ఏమిటన్న ప్రశ్న బిజెపి కార్యకర్తలతో పాటు నియోజకవర్గం మొత్తం హాట్ టాపిక్ గా మారింది. మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఈటల పోటాపోటీగా తన కార్యకర్తలను దించి నియోజకవర్గంలో 29 మంది సర్పంచులను గెలిపించుకున్నారు.



## పన్నెండేళ్లుగా తెలంగాణాలో..
# బానిస ప్రభుత్వాలు

**- పదేళ్ల బిఆర్ఎస్,రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరింగింది శూన్యం**
**- మజ్లిస్ కనుసన్న్లోనే రెండు ప్రభుత్వాల పాలన**
**- మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా**
**- రేంవత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,ఫిబ్రవరి 5, తెలంగాణ దిశ :** తెలంగా ణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచిం చారు. పన్నెండు ఏళ్లుగా తెలంగా ణలో బానిస ప్రభుత్వాలు నడుపు తున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మం డిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడు తూ..ప్రభుత్వ భూములను విక్రయి ంచడం అభివృద్ధా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మా లి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్ర హం వ్యక్తం చేశారు. గత బీఆర్ ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివ ర్ణించారు. వీధి దీపాలు వెలిగిం చేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉ ందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తు న్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యో గస్తులకు ఐదు డీఏలు ఇంకా పెం డింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా..పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పా లంటూ ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు.




## దొడ్డు బియ్యానికి రాని టెండర్లు..

**గొడన్లలో 24 లక్షల టన్నులు..**
**త్వరలో మరో 12 లక్షల టన్నులు..**

**హైదరాబాద్,ఫిబ్రవరి 5,తెలంగాణ దిశ :** దొడ్డుబియ్యం వదిలించుకునేందుకు పౌరసర ఫరాల శాఖ మల్లగుల్లాలు పడుతోంది. ఇప్ప టికే మూడేండ్లుగా మూలుగు తున్న 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎలాగైనా వదిలించుకుందామని చూసేంతలో.. మరో 24 లక్షల టన్నుల దొడ్డు బియ్యం క్యూలో ఉన్నాయి. ఇదీ కాకుండా.. వచ్చే ఏప్రిల్‌లో మరో 12 లక్ష ల టన్నుల దొడ్డు బియ్యం రానున్నాయి.. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుంటే.. నష్టం మా ట అటుంచితే.. అసలుకే మోసం వచ్చే పరిస్థితి కనపడుతోంది.దీంతో పౌర సరఫరాల విభా గం ఎలాగైనా ఈ దొడ్డురకం బియ్యం ఇబ్బందులను అధిగమించాలనే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. తక్కువ నష్టంతో అయినా ఫరవాలేదు.. పూర్తిగా నష్టపోకుండా చూసుకుంటే అదే పదివేలు అనే పరిస్థితి నెలకొంది. దీనిపైనే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర ఆలోచన చేస్తున్నారు. అటు ప్రజాధనాన్ని నష్టపోకుండా.. ఇటు సర్కారుకు భారం కాకుం డా.. వీలైనంత తక్కువ నష్టంతో బయటపడే మార్గాలను మంత్రి ఉన్నతాధికారులతో సమాలోచనలు చేస్తున్నారు.గడిచిన మూడేండ్లుగా 1.5 లక్షల టన్నుల దొడ్డు రకం బియ్యం గోదాముల్లో మూలుగుతున్నాయి. ప్రజలకు పూర్తిగా సన్నరకం బియ్యం అందిస్తున్న నేపథ్యంలో.. రాష్ట్రంలోని రైతుల నుంచి సేకరించిన దొడ్డురకం ధాన్యా న్ని మిల్లింగు చేసిన తరువాత.. సెంట్రల్ కోటా కింద ఎఫ్‌సీఐకి బియ్యం ఇచ్చిన తరువాత కూడా 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యం మిగిలాయి. వాస్తవానికి మొత్తం ఖర్చు చూసుకుంటే.. కిలో రూ. 36.50 పైసలు పడింది.అయితే, మూడేండ్ల నుంచి కిరాయి చెల్లించి.. వీటిని గోదాముల్లో రక్షిస్తున్నారు. కొంత మొ త్తం రేషన్ డీలర్ల వద్ద, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద ఉన్నాయి.

## గజ్వేల్ ఘనత చాటుదాం



**మళ్లీ బిఆర్ఎస్‌నే గెలిపిద్దాం**
**మున్సిపల్ ప్రచారంలో**
**హరీష్ రావు పిలుపు**

సిద్దిపేట, ఫిబ్రవరి5,తెలంగాణ దిశ : కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధి ప్రదాత అని గజ్వేల్‌లో బీఆర్ ఎస్‌ను మళ్ళీ గెలిపించుకోవాలని ఆ పార్టీ నేత, సిద్దిపేట ఎమెల్యే హరీష్ రావు అన్నారు. చెప్పారు. 'కేసీఆర్ రాకముందు గజ్వేల్ ఎట్లుండే..? ఇప్పుడు ఎట్లుందన్నది ఆలోచించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజ్ఞాపూర్‌లో హరీష్‌రావు పర్యటిం చారు. అక్కడ పార్టీ శ్రేణులు నిర్వహిం చిన భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, రేవంత్‌రెడ్డి వైఫల్యాలను ఎండగట్టారు. 'గజ్వేల్‌లో ఎన్నికలు వచ్చాయి. మనకు అన్నం పెట్టిన వాళ్లకు, మనకు పని చేసిన వాళ్లకు, మనల్ని మంచిగా చూసుకున్న వాళ్లకే ఓటేయాలి.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటరు సౌకర్య కేంద్రాల ఏర్పాటు

## - ఫిబ్రవరి 7, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం

## - జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05, (తెలంగాణ దిశ)** :మున్సిపాలిటీలకు 2026 రెండ సాధారణ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా పరిధిలోని సంబంధిత మున్సిపాలిటీల్లో ఓటరు సౌకర్య కేంద్రాలను ఈ నెల 7, 8 తేదీల్లో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. జిల్లాలోని ఎల్లంపేట్, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఓటు హక్కు కలిగి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈ సౌకర్య కేంద్రాలను మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ కేంద్రాలు ఈ నెల 7, 8 తేదీల్లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. ఈ ఓటరు సౌకర్య కేంద్రాల్లో ఓటర్ల పేర్లు ఓటరు జాబితాలో నమోదై ఉన్నాయా లేదా అనే ధృవీకరణ, సంబంధిత పోలింగ్ స్టేషన్ వివరాల గుర్తింపు, ఓటర్ స్లిప్‌లపై మార్గదర్శనం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది ఈ కేంద్రాల్లోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. నిర్దేశిత తేదీలు, సమయాల్లో ఓటరు సౌకర్య కేంద్రాలు సక్రమంగా పనిచేసే లా చూడాలని ఆయన ఆదేశిం చారు.

ఓటర్లలో అవగాహన పెంచేందుకు మున్సిపల్ పరి ధిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. అదే విధంగా అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, పోటీ చేస్తున్న అభ్యర్థులు ఈ విషయాన్ని ఓటర్లకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు.

**ఎన్నికల ఉద్యోగులకు ఈ నెల 7న ప్రత్యేక సాధారణ సెలవు**

శనివారం అనగా ఈ నెల 07 తేదీని ప్రత్యేక సాధారణ సెలవుగా పరిగణించాలని, ఆ రోజున ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటరు సౌకర్య కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ మను చౌదరి సూచించారు. ఈ సెలవును సంబంధిత సిబ్బందికి వర్తింపజేయాలని ఆదేశాలు జారీ చేసారు.

# రూ. 17 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## - శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ





శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 05, (తెలంగాణ దిశ) :ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పననే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) చైర్మన్ అరికపూడి గాంధీ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రూ.17 కోట్ల 33 లక్షల 80 వేల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తారానగర్, రైల్ విహార్, హుడా ట్రేడ్ సెంటర్, నల్లగండ్ల ఫ్లై ఓవర్ పరిసరాలు, సురభి కాలనీ, భాగ్యలక్ష్మి ఎనక్లేవ్, మారుతి నగర్, మాధవ హిల్స్, స్ప్రింగ్ వ్యాలీ, వుడ్ ల్యాండ్ ప్రీమియర్, శిల్ప గార్డెన్, సెంట్రల్ పార్క్ ఫేస్--1, సెంట్రల్ పార్క్ ఫేస్--2, పెరల్ విలేజ్, క్యామ్లెట్ లేఅవుట్, క్రాంతి వనం తదితర కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అలాగే ప్రజల ఆరోగ్యం, వినోదం, క్రీడా అభివృద్ధి దృష్ట్యా ఓపెన్ జిమ్‌లు, కమ్యూనిటీ హాళ్లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, షటిల్, బ్యాడ్మింటన్ కోర్టులు, పార్కుల అభివృద్ధి, పార్కు ప్రహరీ గోడల నిర్మాణం వంటి పనులకు కూడా శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యంగా నాణ్యమైన రోడ్లు, పార్కులు, క్రీడా సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అభివృద్ధి పనులన్నీ నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల సహకారంతో శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపే విధంగా అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, అధికారులు, పార్టీ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

## - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 05, (తెలంగాణ దిశ)** :మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రజలను కోరారు. అలియాబాద్ మున్సిపాలిటీ ఒకటవ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ధరావత్ రమేష్ నాయక్ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బలమైన మద్దతు ఇవ్వాలని అన్నారు. రాబోయే ఎనిమిదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగనుందని, ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.100 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ఇప్పటికే ప్రకటించారని తెలిపారు. ఆ నిధులతో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడం, రహదారుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, వీధిదీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తామని వివరించారు. అలాగే సామాజిక సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఆసరా పెన్షన్లను రూ.4,000లకు పెంచుతామని, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. మహిళలు, రైతులు, యువత, నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో అలియాబాద్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని, ఒకటవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ధరావత్ రమేష్ నాయక్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కొలన్ హన్మంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## - కాంగ్రెస్ నేత నెమలి అనిల్ కుమార్





**శక్తి సాయి నగర్, ఫిబ్రవరి 05, (తెలంగాణ దిశ)** :శక్తి సాయి నగర్ డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు. గురువారం శక్తి సాయి నగర్ డివిజన్‌లోని బ్రహ్మపురి కాలనీ, మీనా నగర్ ప్రాంతాల్లో బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, స్థానికులతో కలిసి నెమలి అనిల్ కుమార్ రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. సంవత్సర తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు వివరించారు. ఈ మేరకు స్పందించిన మల్లాపూర్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ స్పందన కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే విధంగా అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేస్తామని అధికారులు కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ, కాలనీల్లో రోడ్లు దెబ్బతినడం, డ్రైనేజీ సరిగా లేక వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యల కారణంగా ప్రజల రోజువారీ జీవనం ప్రభావితం అవుతుందని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని బస్తీ బాట కార్యక్రమం ద్వారా సమస్యలను నేరుగా తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లామని చెప్పారు. అధికారులు సానుకూలంగా స్పందించడంతో త్వరలోనే పరిష్కారం దిశగా అడుగులు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులతో పాటు నాయకులు పి. వీరస్వామి, కోయలకొండ రాజేష్, విజయ్ రెడ్డి, అన్వర్, రామ్మూర్తి గౌడ్, ప్రతాప్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

## - దబిల్ పూర్‌లో ఇంటింటి ప్రచారం, రోడ్ షో





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05, (తెలంగాణ దిశ)** :మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ దబిల్ పూర్‌లో గురువారం విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే, ఎల్లంపేట్ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం, రోడ్‌షో నిర్వహిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజాహిత కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పేదలు, మహిళలు, రైతులు, యువత సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించే విధంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లంపేట్ మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన అన్ని వనరులు సమకూర్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్ పి ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బీ–బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విఘ్నేశ్వర్ రెడ్డి, మున్సిపాలిటీ వార్డు ఎన్నికల ఇంచార్జీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# ధార్మిక కార్యక్రమాలతో సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 05, (తెలంగాణ దిశ)** :సమాజంలో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తూ ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేయడంలో ధార్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని బిఆర్ఎస్ ఎల్ పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. సూరారం పరిధిలోని వైష్ణవినగర్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ దేవాలయాలు కేవలం పూజలకే కాకుండా సామాజిక ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో సానుకూల ఆలోచనలు, పరస్పర సౌహార్దాన్ని పెంచుతాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని, ప్రాంతంలో శాంతి, సమృద్ధి నెలకొనాలని స్వామివారి కృప ఉండాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని వివేకానంద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాదిరెడ్డి, వేమన రెడ్డి, మోహన్ శర్మ, వెంకట నరసయ్య, అప్పారావు, నరేందర్ రెడ్డి, నాగభూషణం, శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, శ్రీనివాస్, రథం కుమార్, మాధవ రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్, కోలా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్ బ్యాడ్మింటన్ అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన భావన దేవికి అభినందనలు

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఏఎస్ రావునగర్, జనవరి 05, (తెలంగాణ దిశ)** :ఈ నెల 13వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఇండోనేషియా దేశంలోని బాలిలో జరగనున్న ఇండో, ఇండోనేషియా బాల్ బ్యాడ్మింటన్ సిరీస్ కు భారత జట్టుకు ఎంపికైన డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కు చెందిన క్రీడాకారిణి దుగ్గిరాల భావన దేవిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం అభినందించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ క్రీడాకారిణి అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

భవిష్యత్తులో రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. త్వరలో జరగనున్న అంతర్జాతీయ క్రీడా పోటీల్లో బంగారు పతకం తీసుకురావాలని సూచించారు. క్రీడలకు, క్రీడాకారులకు తన వంతు సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ సంఘం మేడ్చల్ మల్కాజిగిరి సంయుక్త కార్యదర్శి జాయింట్ సెక్రెటరీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# గుట్టలో 12వ వార్డు బీజేపీ అభ్యర్థి మిర్యాల కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం





**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 05, (తెలంగాణ దిశ)** :మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బీజేపీ అభ్యర్థి మిర్యాల కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ తెలంగాణ మాజీ పారా మిలటరీ సంక్షేమ సంఘం (టీఈపీఎండబ్ల్యూఎ) ఆధ్వర్యంలో గురువారం విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఈపీఎండబ్ల్యూఎ రాష్ట్ర అసోసియేషన్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ దేశ రక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ పారా మిలటరీ జవాను మిర్యాల సాయిలు ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. క్రమశిక్షణ, సేవాభావం, నిజాయితీతో పనిచేసే వ్యక్తికి ప్రజలు అవకాశం ఇవ్వాలని 12వ వార్డు ఓటర్లను కోరారు. మాజీ సైనికుడికి ఓటు వేసి ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు. బీజేపీ అభ్యర్థి మిర్యాల సాయిలు మాట్లాడుతూ తాను గెలుపొందితే వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు పేదల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే ప్రజాప్రతినిధిగా నిలుస్తానని పేర్కొన్నారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో టీఈపీఎండబ్ల్యూఎ రాష్ట్ర అధ్యక్షులు బూర సైదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం. దేవేందర్, అధికార ప్రతినిధి ఎం.ఎన్. రెడ్డి, నాయకులు జె. రవీందర్ రెడ్డి, బి. రవి, ఎ. రాజారాం, పోచమల్లు, కృష్ణ గౌడ్, సాంబశివ తదితరులు పాల్గొని ప్రజలను కలుసుకుంటూ బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేసారు. ప్రచార కార్యక్రమానికి వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నాయకులు పేర్కొన్నారు.

# సంపాదకీయం

## ఓ వైపు బంగ్లాదేశ్.. మరో వైపు పాకిస్తాన్

బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రెహమాన్ పాకిస్తాన్ విషయంలో చాలా కఠినంగా ఉండేవారు. బంగ్లాదేశ్‌ను గుర్తించకపోవడంతో పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫికార్ అలీ భుట్టోతో మాట్లాడేందుకు షేక్ ముజిబుర్ రెహమాన్ నిరాకరించారు. పాకిస్తాన్ మొదట బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని తిరస్కరించింది. తర్వాతి రోజుల్లో పాకిస్తాన్ వైఖరి మారింది. 1974 ఫిబ్రవరిలో ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కాన్ఫరెన్స్ సమ్మిట్ లాహోర్‌లో జరిగింది. జుల్ఫికార్ అలీ భుట్టో అప్పుడు ప్రధానమంత్రిగా ఉన్నారు. ముజిబుర్ రెహమాన్‌కు అధికారిక ఆహ్వానాన్ని పంపించారు. ముజిబ్ మొదట హాజరు కావడానికి నిరాకరించినా తరువాత అంగీకరించారు. పాకిస్తాన్ 1974 ఫిబ్రవరి 22న బంగ్లాదేశ్‌ను గుర్తించింది. భుట్టో ఈ గుర్తింపును 'ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కాన్ఫరెన్స్'లో ప్రకటించారు."అల్లా కోసం మా దేశ పౌరుల తరపున మేం బంగ్లాదేశ్‌ను దేశంగా గుర్తిస్తున్నాం. రేపు ఒక ప్రతినిధి బృందం వస్తుంది. 7 కోట్ల మంది ముస్లింల తరపున మేం వారిని ఆలింగనం చేసుకుంటాం'' అని జుల్ఫికార్ అలీ భుట్టో అన్నారు. అయినప్పటికీ రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిస్థాయిలో దారినపడలేదు. కానీ, ఇప్పుడు సుమారు 52 ఏళ్ల తరువాత రెండు దేశాల మధ్య పరిస్థితులు మారుతున్నట్లు కనిపిస్తున్నాయి. షేక్ హసీనా అధికారం కోల్పోయిన తర్వాత బంగ్లాదేశ్, పాకిస్తాన్ మధ్య చారిత్రక దూరం తగ్గుతున్నట్లు కనిపిస్తోంది. బంగ్లాదేశ్‌లో ఇంక్విలాబ్ మంచ్ నాయకుడు ఉస్మాన్ హాదీ డిసెంబర్ 18న మరణించారు. డిసెంబర్ 12న ఢాకాలో గుర్తు తెలియని దుండగులు ఆయనపై కాల్పులు జరిపారు. గతవారం.. బంగ్లాదేశ్‌లో ఫ్యాక్టరీ కార్మికుడైన హిందూ యువకుడిని ఒక గుంపు కొట్టి చంపింది. ఈ సంఘటన తర్వాత భారత్–బంగ్లాదేశ్ సంబంధాల్లో ఉద్రిక్తత పెరిగింది. ఆ తర్వాతి పరిణామాలతో రెండు దేశాల మధ్య వీసా సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు. డిసెంబర్ 20న, పాకిస్తాన్ జమాత్ ఏ ఇస్లామి మాజీ అధ్యక్షుడు అమీర్ సిరాజ్–ఉల్ హక్ బంగ్లాదేశ్ యువతను ప్రశంసిస్తూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ పెట్టారు."బంగ్లాదేశ్‌లోని విద్యావంతులు, ధైర్యవంతులైన యువత అఖండ భారత్ అనే ఆలోచనను ధ్వంసం చేసింది. భారత్ ఈ ప్రాంతంలో అస్థిరతను సృష్టిస్తోంది. కెనడా, పాకిస్తాన్ తర్వాత బంగ్లాదేశ్‌లో భారత్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, హత్యలు చేస్తోందనే ఆరోపణలు వచ్చాయి" అని ఆయన అందులో రాశారు. ఉస్మాన్ హాదీ హంతకులు భారత్‌లో తలదాచుకున్నారని బంగ్లాదేశ్‌లోని సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి. అయితే దీనిపై బంగ్లాదేశ్ పోలీసులు కానీ, ప్రభుత్వం కానీ అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రెండు దేశాల్లోనూ సామాజిక మాధ్యమాల్లో విస్తరిస్తున్న వదంతులు భారత్– బంగ్లా మధ్య దౌత్య సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి. బంగ్లాదేశ్‌లోని భారత్ దౌత్య కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. హిందూ యువకుడి హత్యను నిరసిస్తూ దిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం ఎదుట ఆందోళన జరిగింది. భారత్‌కు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై భారత విదేశీ వ్యవహారాల శాఖ డిసెంబర్ 17న స్పందించింది"బంగ్లాదేశ్‌లో ఇటీవలి కొన్ని సంఘటనలకు సంబంధించి ఛాందసవాద శక్తులు చేసిన తప్పుడు వాదనలను మేం తిరస్కరిస్తున్నాం. అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ఈ సంఘటనలపై సమగ్ర దర్యాప్తు చేపట్టకపోవడం లేదా భారతదేశంతో ఎలాంటి నిర్దిష్ట ఆధారాలను పంచుకోకపోవడం దురదృష్టకరం" అని తన ప్రకటనలో పేర్కొంది. గతేడాది ఆగస్టులో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి పారిపోయి భారత్ వచ్చినప్పటి నుంచి పాక్– బంగ్లాదేశ్ సంబంధాలు మెరుగవడం మొదలైంది. పాక్– బంగ్లాదేశ్ మధ్య దూరం నిరంతరం తగ్గుతున్నట్లు కనిపించే అనేక సంఘటనలు జరిగాయి. 1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం తర్వాత నిరుడు నవంబర్‌లో పాక్– బంగ్లా మధ్య తొలిసారి నేరుగా సముద్ర వాణిజ్యం జరిగింది. గతంలో రెండు దేశాల మధ్య సముద్ర వాణిజ్యం సింగపూర్ లేదా కొలంబో ద్వారా జరిగేది.''పాకిస్తాన్‌లోని కరాచీ నుంచి బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ ఓడరేవుకు నేరుగా కార్గో నౌక చేరుకోవడం ఇదే తొలిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ఇది కీలకమైన ముందడుగు" అని బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హై కమిషన్ ఒక ప్రకటనలో పేర్కొంది. బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ మరూఫ్ నిరుడు నవంబర్ 6న "పాకిస్తాన్‌లోని బంగ్లాదేశ్ పౌరులకు ఉచితంగా వీసాలు ఇస్తాం. వారి వీసా దరఖాస్తులపై 48 గంటల్లోపు నిర్ణయం తీసుకుంటాం. వారు చేయాల్సిందల్లా వెబ్‌సైట్‌లో సమాచారాన్ని అందించడమే. వీసాలలో వ్యాపార, పర్యటక వీసాలున్నాయి. టూరిస్టు వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు రిటర్న్ టికెట్, వసతి గురించి సమాచారం అందిస్తే చాలు" అని చెప్పారు. షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిన తర్వాత బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామి కీలకమైన రాజకీయ శక్తిగా ఎదుగుతున్నట్లు కనిపిస్తోంది. పాకిస్తాన్ జమాత్ ఏ ఇస్లామి, బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామి మధ్య సైద్ధాంతిక సారూప్యత ఉంది. బంగ్లా విముక్తి యుద్ధంలో భారత్ పాత్రను జమాత్ ఏ ఇస్లామి ప్రశ్నిస్తోంది. షేక్ హసీనా నిష్క్రమణ తర్వాత ఢాకాలోని బంగ్లాదేశ్ విముక్తి యుద్ధానికి చెందిన చారిత్రక వారసత్వంపై దాడులు, విధ్వంసం జరిగాయి. బంగ్లాదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రెహమాన్ ఇంటిపై దాడి జరిగింది. ముహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామి మద్దతు ఇస్తోంది."1971లో మా వైఖరి సూత్రప్రాయంగా ఉంది. భారత్ ప్రయోజనాల కోసం మేం స్వాతంత్ర్యం కోరుకోలేదు. పాకిస్తాన్ మాకు ఓటుహక్కు కల్పించాలని కోరుకున్నాం. అలా జరిగి ఉండకపోతే చాలా దేశాల మాదిరే గెరిల్లా యుద్ధంతో స్వాతంత్ర్యం సిద్ధించేది" అని 2025 ఫిబ్రవరిలో బంగ్లాదేశ్ వార్తా వెబ్‌సైట్ ప్రథమ్ అలోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామి చీఫ్ షఫీకుర్ రెహమాన్ చెప్పారు."మనం ఎవరి ద్వారా అయినా స్వాతంత్ర్యం పొందితే, లేదంటే ఎవరి తరఫునైనా స్వాతంత్ర్యం పొందితే అది ఒక భారాన్ని వదిలించుకుంటూ మరో భారాన్ని మోయడం ప్రారంభించినట్లవుతుంది. 53 ఏళ్లుగా బంగ్లాదేశ్ విషయంలో ఇది నిజం కాదా? ఒక పార్టీని ఇష్టపడని దేశం మాట మేమెందుకు వినాలి? ఆ దేశం కోరుకోకపోతే మేం అధికారంలోకి రాకూడదా? ఒక స్వతంత్ర దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండాలా? ఇదంతా వినడానికి ఇకపై బంగ్లాదేశ్ యువత ఏ మాత్రం సిద్ధంగా లేదు" అని ఆయన అన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితుల వల్ల భారత్‌కు ముప్పు పెరగవచ్చని ఆయన అన్నారు. 54 ఏళ్ల వాజీద్ అమెరికాలో నివసిస్తున్నారు."ఇది భారతదేశానికి తీవ్ర ఆందోళన కలిగించే విషయం. అవామీ లీగ్ ప్రభుత్వం భారతదేశ తూర్పు సరిహద్దులను అన్ని ఉగ్రవాద కార్యకలాపాల నుంచి సురక్షితంగా ఉంచింది. బంగ్లాదేశ్‌తో వేగంగా క్షీణిస్తున్న సంబంధాలు భారతదేశానికి మూడు వైపులా సవాలును విసురుతున్నాయి. 4వేల కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో చొరబాటు ముప్పు పెరుగుతుంది. భారత వ్యతిరేక శక్తులు సరిహద్దు వెంబడి స్థావరాలను ఏర్పాటు చేసుకునే ప్రమాదం ఉంది" అని జాకబ్ రాశారు. భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్తతలను పాకిస్తాన్, చైనా ఆసరాగా చేసుకుంటున్నాయి.

# మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలి

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి







**చౌటుప్పల్, ఫిబ్రవరి 05, (తెలంగాణ దిశ) :**చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 16వ, 20వ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బిఆర్ఎస్ నేతలు విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలకు గణనీయమైన అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. 16వ, 20వ వార్డుల అభివృద్ధి కోసం కృషి చేసే అర్హత, అనుభవం ఉన్న బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఆయా వార్డుల ఓటర్లను ఆయన కోరారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు మళ్లీ అవకాశం ఇస్తే పట్టణ అభివృద్ధి పనులు మరింత వేగంగా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ ఇంటింటి ప్రచారంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలను కలిసి పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. వార్డుల ప్రజల నుంచి ప్రచారానికి మంచి స్పందన లభించిందని నాయకులు తెలిపారు.

# యువ న్యాయవాది స్వప్న హత్యను నిరసిస్తూ కుషాయిగూడలో ర్యాలీ






**కుషాయిగూడ, ఫిబ్రవరి 05 (తెలంగాణ దిశ):**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బార్ అసోసియేషన్‌కు చెందిన యువ న్యాయవాది కుమారి స్వప్న దారుణ హత్యను తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ల సమాఖ్య తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో కుషాయిగూడలో నిరసన కార్యక్రమం చేపట్టారు. గురువారం కుషాయిగూడ కోర్టు నుంచి ఈసీఐఎల్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కేసులో డీజీపీ స్థాయిలో జోక్యం చేసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ర్యాలీ అనంతరం కుషాయిగూడ ఏసిపికి వినతిపత్రం అందజేశారు. అలాగే ఈ ఘటనపై డీజీపీ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ కుషాయిగూడ సీఐభాస్కర్ రెడ్డికి కూడా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ల స మాఖ్య నాయకులు మాట్లాడుతూ ఈ హత్య న్యాయవృత్తికి, న్యాయ వ్యవస్థకు తీవ్ర మచ్చగా పేర్కొన్నారు. హత్యకు పాల్పడిన నిందితులను గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేసు ను వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయటంతో పాటు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అడ్వకేట్ స్వప్న తన ప్రాణాలకు ముప్పు ఉందని గతంలో పలుమార్లు పోలీసులను ఆశ్రయించినప్పటికీ, ఆమె ఫిర్యాదులను సరైన రీతిలో పరిగణలోకి తీసుకోలేదనే అనుమానాలు ఉన్నాయని వారు తెలిపారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి నిర్లక్ష్యానికి పాల్పడిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సత్వర చర్యలు, వేగవంతమైన న్యాయ ప్రక్రియ ద్వారానే న్యాయవ్యవస్థపైన్యాయవాదులకు, ప్రజలకు విశ్వాసం ఏర్పడుతుందని బార్ అసోసియేషన్ల సమాఖ్య నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ల సమాఖ్య అధ్యక్షులు ఎన్. అమరేందర్ రెడ్డి, కార్యదర్శి బాపిరెడ్డి, సంయుక్త కార్యదర్శి ధనలక్ష్మి, లైబ్రరీ సెక్రటరీ వెంకటేష్, కోశాధికారి మురళి, మహిళా కార్యదర్శి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయంతోనే అభివృద్ధి సాధ్యం

### కొల్తూర్ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుమ్మరి మమత బాలకృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

### మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05, (తెలంగాణ దిశ) :** మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి అన్నారు. గురువారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూర్ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుమ్మరి మమత బాలకృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజనోళ్ల లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉందని, అయితే ఆ అభివృద్ధి సక్రమంగా జరిగాలంటే స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మహిళలు, పేదలు, మధ్యతరగతి వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆమె వివరించారు. ఆసరా పెన్షన్ల పెంపు, మహిళలకు ఆర్థిక భద్రత, పేదలకు ఇళ్ల కల్పన వంటి పథకాలు కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమయ్యాయని తెలిపారు. కొల్తూర్ 17వ వార్డు అభివృద్ధికి కృషి చేసే అర్హత కలిగిన అభ్యర్థి కుమ్మరి మమత బాలకృష్ణకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఇంటింటి ప్రచారంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని రాజనోళ్ల లక్ష్మి భరోసా ఇచ్చారు. కొల్తూర్ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుమ్మరి మమత బాలకృష్ణ మాట్లాడుతూ వార్డు పరిధిలోని వడ్డెర బస్సు నుంచి దిగువన ముదిరాజ్ బస్తి వరకు పటేల్ కుంట కాలువ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడతానని హామీ ఇచ్చారు అదేవిధంగా ముదిరాజ్ వాడలోనీ హనుమాన్ మందిరం అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్యాటలో హనుమాన్ మందిరం నిర్మాణం తోపాటు వడ్డెర బస్తిలో బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు. గజ్వేల్ గజ్వల్ నుండి యాదగిరిగుట్ట వయా ప్యాట, కొల్తూర్, మూడు చింతపల్లి మీదుగా బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. దీంతో పాటు ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు, ప్రతి వాడలో సిసి రోడ్లు, వీధి దీపాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఘట్కేసర్ మున్సిపల్ సీనియర్ నాయకులు ముల్లిజంగయ్య యాదవ్,మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిమెరుగు సునీత, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్ ఎన్ కె. దుర్గా, జ్యోతి, జిల్లా కార్యదర్శి జి. శోభారాణి, సంయుక్త కార్యదర్శి సరస్వతి,మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ, దమ్మాయిగూడ డివిజన్ అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి, గుండ్ల పోచంపల్లి ఉపాధ్యక్షురాలు శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా కాంగ్రెస్ నేత తండా పరమేశ్వరి గౌడ్ జన్మదిన వేడుకలు



**పీర్జాదిగూడ, ఫిబ్రవరి 05 (తెలంగాణ దిశ) :** మహిళా కాంగ్రెస్ పీర్జాదిగూడ కార్పొరేషన్ రెండవ డివిజన్ అధ్యక్షురాలు తండా పరమేశ్వరి గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు హాజరై ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ బలోపేతానికి తండా పరమేశ్వరి గౌడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ మహిళల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకురాలిగా ఆమె ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పార్టీకి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత, జిల్లా కార్యదర్శి జి. శోభారాణి, జిల్లా ఉపాధ్యక్షు రాలు, మేడిపల్లి హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ ఎన్ఎన్ కె. దుర్గా, జిల్లా సంయుక్త కార్యదర్శి సరస్వతి, మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత దమ్మాయిగూడ డివిజన్ అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి, మహిళా కాంగ్రెస్ కూకట్ పల్లి డివిజన్ ఉపాధ్యక్షురాలు బి. జ్యోతి, బోడుప్పల్ అధ్యక్షురాలు సమత యాదవ్, పీర్జాదిగూడ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అరుణ, కుత్బుల్లాపూర్ బి–బ్లాక్ ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ, డిప్యూటీ మేయర్ కూర శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, శ్రీను నాయక్, సాయి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నాదం గౌడ్, ఘట్కేసర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు హాజరై తొండ పరమేశ్వరి గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులలో నకిలీలు?



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు చేపట్టిన ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ముఖ్యంగా ఫేక్ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ల ద్వారా అనర్హులు వెయిటేజీ మార్కులు పొంది, అర్హులైన అభ్యర్థుల అవకాశాలను దెబ్బతీశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి.. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వ ఉద్యోగాలను కొల్లగొట్టే ప్రయత్నం జరుగుతోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతేడాది సెప్టెంబర్ 11న 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 100 మార్కులలో 80 మార్కులు రాత పరీక్షకు.. మిగిలిన 20 మార్కులు ప్రభుత్వ సర్వీసులో ఉన్న వారికి వెయిటేజీగా కేటాయించారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి ప్రతి ఆరు నెలలకు 2.5 పాయింట్లు, ఇతర ప్రాంతాల్లో పనిచేసే వారికి 2 పాయింట్ల చొప్పున గరిష్టంగా 20 పాయింట్లు ఇస్తారు. అభ్యర్థి గతంలో ఖచ్చితంగా 'ల్యాబ్ టెక్నీషియన్' హోదాలోనే ప్రభుత్వ ఆస్పత్రులు లేదా విభాగాల్లో పనిచేసి ఉండాలి. వేరే ఇతర హోదాల్లో పనిచేసిన వారికి ఈ వెయిటేజీ వర్తించదు.ఈ నెల 20 నుండి 22 వరకు జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియలో అసలు అక్రమాలు బయటపడ్డాయి. ఏడు జోన్ల పరిధిలో (చార్మినార్, జోగులాంబ, యాదాద్రి, రాజన్న, భద్రాద్రి, బాసర, కాళేశ్వరం) అభ్యర్థుల జాబితాను పరిశీలించిన బాధితులుగ్ర్భ్ఞాంతికి గురయ్యారు. ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలల్లో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్లు, ఆర్టీపీసీఆర్ సైంటిస్టులు, టీ-హబ్ మేనేజర్లు, ల్యాబ్ అటెండెంట్లు సైతం ల్యాబ్ టెక్నీషియన్లుగా తప్పుడు సర్వీస్ సర్టిఫికెట్లు సృష్టించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. నోటిఫికేషన్‌లో సూచించిన ఫార్మాట్‌లో ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నత అధికారులదే. అయితే.. క్షేత్రస్థాయి లో వాస్తవాలను పరిశీలించకుండానే కొందరు అధికారులు ఈ ఫేక్ సర్టిఫికెట్లను జారీ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కోవిడ్ సమయంలో తాత్కాలికంగా పనిచేసిన వారు కూడా నిబంధనలకు విరుద్ధంగా సర్వీస్ మార్కులు పొందినట్లు అభ్యర్థులు ఆధారాలతో సహా నియామక బోర్డుకు ఫిర్యాదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయా లని, వెంటనే జాబితాను ప్రక్షాళన చేసి అర్హులకు మాత్రమే నియామక పత్రాలు అందజేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# పలాస చేరుకున్న అభ్యుదయం సైకిల్ యాత్ర

**పలాస,తెలంగాణ దిశ :** గంజాయి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత, ప్రజలను చైతన్య పరిచేందుకు 25 మంది పోలీసు సిబ్బంది ఉత్తరాంధ్రలోని 6 జిల్లాల పరిధిలో 1200 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర చేపడు తున్నారు. అభ్యుదయం పేరిట చేపడుతున్న ఈ సైకిల్ యాత్ర శ్రీకాకుళం జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లాలోని పలాసలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఇందిరా చౌక్ నుంచి రైల్వే గ్రౌండ్ వరకు సాగిన ర్యాలీకి ఎమ్మెల్యే గౌతు శిరీష ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. అభ్యుదయం యాత్రకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో.. భవిష్యత్తు ముద్దు బ్రో పేరిట పోలీసు శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాం అన్నారు. అందులో భాగంగా సైకిల్ యాత్రను చేపట్టామన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల అలవాట్లు,వారి ప్రవర్తన పట్లదృష్టి సారించాలన్నారు. ఒకవేళ వారు మత్తు పదార్థాల బారినపడితే వారు కోలుకునేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. అదే విధంగా మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారి సమాచారా న్ని 1972 నెంబరుకు అందించాలన్నారు. తద్వారా వారికి మత్తు నుంచి విముక్తి కల్పించే వీలు కలుగుతుందన్నారు. తమ సంకల్పంలో ప్రజలంతా భాగస్వాములై డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం సాకారం చేయాలని పిలుపు నిచ్చారు. పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు సాగుతున్న అభ్యుద యం యాత్ర ఈ నెల 29న ఇచ్ఛాపురంలో ముగియాల్సి ఉందని శ్రీకాకుళం ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి ఇటీవల తెలిపారు.

# భీమిలీలో వారుసుడికి లైన్ క్లియర్



విశాఖపట్టణం,తెలంగాణ దిశ :గంటా శ్రీనివాసరావు. టీడీపీలోనూ, ప్రజారాజ్యం లోనూ, కాంగ్రెస్‌లోనూ..ఎక్కడున్నా కీలక పదవుల్లో కొనసాగారు. రెండు దశాబ్దాలకుపైగా రాజకీయాల్లో ఉన్న ఆయన ఓటమి ఎరుగని నేతగా పేరు సంపాదించారు. అయితే 2024 ఎన్నికల్లో భీమిలి నుంచి పోటీ చేసి గెలిచిన గంటా మళ్లీ మంత్రి కావాలనుకున్నారు. కానీ ఆ ఆశ నెరవేరడం లేదు. గంటాకు మంత్రి పదవి దక్కక పోవడానికి చాలా రీజన్స్ ఉన్నాయని చర్చ జరుగుతోంది.సామాజిక వర్గ సమీకరణాల్లో భాగంగా గంటాకు అమాత్య యోగం దక్కలేదని కొందరు చెబుతున్నా, అసలు అధిష్టానమే ఆయన్ను పక్కన పెట్టిందన్న టాక్ ఉంది. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అంటీముట్టనట్లుగా వ్యవహరించారని ..చంద్రబాబు అరెస్ట్‌పై గంటా రియాక్ట్ కాలేదని ఆయనపై పార్టీ అధిష్టానం అసంతృప్తిగా ఉందట.టీడీపీని వీడి వైసీపీలో చేరేందుకు గంటా శ్రీనివాసరావు ప్రయత్నాలు చేశారని అప్పట్లో ప్రచారం బాగా జరిగింది. దీంతో అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ అధిష్టానం గంటాను పక్కన పెట్టేసిందన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలకంగా ఉన్న మంత్రి లోకేశ్ కూడా గంటాను దగ్గరకు రానివ్వడం లేదట. 2014 హయాంలో చంద్రబాబు కాకుండా లోకేశ్ నాయకత్వాన్ని అప్పట్లో గంటా మనస్ఫూర్తిగా స్వాగతించలేకపోగా, ఎడమొహం పెడమొహంగా ఉండేవారట. ఈ పరిస్థితలన్నింటినీ గమనించిన లోకేశ్ ఇప్పుడు గంటాకు మంత్రి పదవి ఇవ్వలేదనే టాక్ నడుస్తోంది.గతంలో రెండుసార్లు మంత్రి, ఓ సారి ఎంపీగా..విశాఖలో బుగ్గకారులో రయ్ రయ్‌మంటూ తన హవాను నడిపించిన గంటా, ఇప్పుడు కేవలం ఎమ్మెల్యేగా పరిమితం కాలేకపోతున్నారట. పోనీ తర్వాత ఎప్పుడైనా మంత్రివర్గ విస్తరణ జరిగితే ఛాన్స్ వస్తుందా అంటే అదీ డౌటేనని తెలిసిపోయిందట.తన సహచరులైన అయ్యన పాత్రుడు స్పీకర్‌గా, ఒకప్పుడు తాను ఎమ్మెల్యే సీటు ఇప్పించిన ఎమ్మెల్యే వంగలపూడి అనిత హోంమంత్రిగా, గాజువాక ఎమ్మెల్యేగా ఉన్న పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా బుగ్గ కార్లలో తిరుగుతుంటే..తాను మాత్రం ఎమ్మెల్యేగా మిగిలిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. దీంతో గంటా తన పొలిటికల్ బ్రెయిన్‌కు మళ్లీ ఇప్పుడు పని చెప్పారట. అందుకే ఇక రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టి, తన కుమారుడు రవితేజను పొలిటికల్ స్క్రీన్ మీదకు తీసుకురావాలని తహతహలాడుతున్నారని గంటా క్లోజ్ సర్కిల్స్ టాక్.నిజానికి తన కుమారుడు రవి తేజను సిల్వర్ స్క్రీన్‌పై చూడాలని గంటా కోరిక. హీరోగా సినీ రంగంలో నిలబెట్టాలని గంటా ప్రయత్నాలు చేశారు. జయదేవ్ పేరిట గతంలో రవితేజ హీరోగా సినిమా తీశారు. మెగాస్టార్ చిరంజీవితో పాటు పలువురు సినీ ప్రముఖులతో తనకున్న సన్నిహిత సంబంధాలు కలిసి వస్తాయని భావించారట. అయితే ఆ జయదేవ్ మూవీ మొదటి షోతోనే ముగిసిపోవడంతో, ఇక పొలిటికల్ ఫీల్డే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారట. అప్పటి నుంచి గంటాకు తోడుగా అడపాదడపా మాత్రమే రాజకీయాల్లో రవితేజ కనిపించేవారు.ఇప్పుడు సీన్ మారింది. గంటా కంటే ఎక్కువగా ఆయన కుమారుడు రవితేజనే భీమిలిలో ఎక్కువగా కనిపిస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంచినా, తల్లికి వందనం నిధులు మంజూరు చేసినా, అన్నదాత సుఖీభవ, ఫ్రీ గ్యాస్, ఉచిత బస్ వంటి పథకాల్ని ప్రారంభించినా సరే రవితేజ యాక్టీవ్‌గా భీమిలి నియోజకవర్గంలో తిరుగుతున్నారు. అలాగే నియోజకవర్గానికి సంబంధించిన కీలక అంశాలపై రవితేజనే అధికారులతో మాట్లాడుతున్నారు. ఇటీవల ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రవితేజ దగ్గరుండి ప్రచారం చేశారు.అలాగే భీమిలి టీడీపీ, జనసేన క్యాడర్‌లో తన పట్టు పెంచుకునేందుకు, అందరికీ అందుబాటులో ఉండే ప్రయత్నం చేస్తున్నారు రవితేజ. ఇదంతా చూస్తున్నవారికి గంటా స్కెచ్ ఏంటో అర్థమైపోయిందట. వచ్చే ఎన్నికల నాటికి తాను ఎంపీగానో మరో పదవికి వెళ్లిపోయి, తన కుమారుడుని లోకేశ్ టీమ్‌లో చేర్పించి మంత్రిని చేయాలనే ఎత్తుగడలో భాగంగానే..భీమిలిలో రవితేజను యాక్టీవ్ చేశారని అంటున్నారు. ఇటు గంటా కుమారుడిగా, అటు మంత్రి నారాయణ అల్లుడిగా కూడా రవితేజకు రాజకీయ బలగం కలిసి రాబోతుందన్న టాక్ వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి రవితేజను అసెంబ్లీకి పంపి తర్వాత మంత్రిని చేయడం పక్కా అని గంటా అనుచరులు కూడా లెక్కలు వేసుకుంటున్నారట. మరి గంటా శ్రీనివాసరావు స్కెచ్ వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి మరి.

# నూతన సర్పంచ్ లకు శిక్షణ



**జయశంకర్,తెలంగాణ దిశ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పుష్ప కన్వెన్షన్ లో భూపాలపల్లి నియోజకవర్గ నూతన సర్పంచుల మరియు ఉప సర్పం చుల శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా స్థానిక భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణ రావుతో పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచు లకూ మరియు ఉపసర్పంచులకు గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబా టులో ఉంటూ ,ప్రజలకు సేవలందిస్తూ , కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వారికి అందేవిధంగా పనిచేయాలని,ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పనిచేయాలని అలాగే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపే విధంగా పాలకవర్గం ప్రజలతో మమేకమై పనిచేయాలని శిబిరంలో పాల్గొన్నసర్పంచులకు,ఉప సర్పంచులకూ వారి సూచనల ను అందించిన తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య గారు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, పిసిసి సభ్యులు చల్లూరు మధు,సీనియర్ నాయకులు రామ్ నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కిష్టయ్య ,వివిధ మండలాల అధ్యక్షులు నూతనసర్పంచులు,ఉపసర్పంచులు మరియు పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు

## 37 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు..

# సంక్షేమ పథకాలు కట్..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసేందుకు సిద్ధమైంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అనర్హులను గుర్తించి తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది.ముఖ్యంగా పేదలకు ఉద్దేశించిన పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా మారిన విషయం ఉన్నతాధికారుల పరిశీలనలో బయటపడింది. అర్హత లేని వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.ఇదే క్రమంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని రేవంత్ సర్కార్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పేదలకు అందించే పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా ఉన్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభు త్వం నిర్ణయించింది..ప్రభుత్వ ఖజానా నుంచి ప్రతి నెలా జీతాలు తీసుకుంటున్న కొంతమంది ఉద్యోగులు నిరుపే దలకు అందాల్సిన పించన్లు, ఇండ్లు, చివరకు ఉపాధి హామీ కూలీ డబ్బులను కూడా పొందుతున్నట్టు అధికారిక లెక్కల్లో తేలింది. దీనికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన నివేదిక ప్రకారం.. దాదాపు 37 వేల మందికి పైగా ఉద్యోగులు వివిధ పథకాల్లో లబ్ది పొందుతున్నట్టు బయటపడింది. వీరిలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పాటు రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఈ జాబితాలో చిరుద్యోగులే కాదు.. ఉన్నత స్థాయి ఉద్యోగులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, వీరి పేర్లు లబ్ధిదారుల జాబితాలోకి ఎలా వచ్చా యనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వం పేదలకోసం అందిస్తున్న పథకాల్లో ఏఏ పథకంలో ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.. వారిలో ఎంతమంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఎంత మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారనే వివరాలను ఉన్నతాధికా రులు ఇప్పటికే సేకరించారు. ఆ డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్, మినిమమ్ టైమ్ స్కేల్, స్టేట్ స్కల్ కింద జీతాలు తీసుకుంటున్న రెగ్యులర్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ ఉద్యోగులకు.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తక్షణమే నిలిపివేయాలని నివేదికలో స్పష్టంగా పేర్కొ న్నారు. వీరు నిబంధనల ప్రకారం అనర్హులని తేల్చిచెప్పారు.పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు(47), ఎస్‌జీటీ అండ్ టీజీటీలు (71), పబ్లిక్ హెల్త్ మేనేజర్లు, లెక్చరర్లు, చివరకు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు(5), జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు కూడా జాబితాలో ఉండడం గమనార్హం. వీరి పేర్లు లబ్ధిదారుల జాబితాలోకి ఎలా వచ్చాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఉద్యోగులందరి ఆధార్ డేటా తీసుకున్న ప్రభుత్వం.. వాటిని ప్రభుత్వ పథకాలతో సరిపోల్చింది. దీంతో ఈ లెక్కలు బయటపడ్డాయి. ఇంకొన్ని స్కీములలో కూడా ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని సెక్రటేరియెట్? వర్గాలు చెప్తున్నాయి. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పథకంలోనే అత్యధికంగా ఉద్యోగులు లబ్ధి పొందుతున్నారు. అధికా రుల నివేదిక ప్రకారం..ఈ ఒక్క పథకంలోనేఏకంగా 15,704 మంది ఉద్యోగుల వివరాలు లబ్ధిదారుల జాబితాతో సరిపోలాయి. వీరిలో అత్యధికంగా 8,273 మంది గౌరవ వేతనం తీసుకుంటున్న చిరుద్యో గులు ఉండగా, 3,202 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, 2,939 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. విచిత్రమేమిటంటే.. ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి జీతాలు తీసుకునే స్టేట్ స్కేల్ రెగ్యులర్ ఉద్యోగులు 478 మంది, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులు 338 మంది కూడా ఈ పథకం కింద డబ్బులు తీసుకుంటున్నట్టు తేలింది. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, జూనియర్ లెక్చరర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల వంటి అనేక రకాల ఉద్యోగులు ఉన్నారు. గ్రామాల్లో పనులు దొరక్క ఇబ్బంది పడే కూలీల కోసం ఉద్దేశించిన ఉపాధి హామీ పథకంలోనూ11,210 మంది ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధి పొందుతున్నట్టు గుర్తించారు. ఇందులో సింహభాగం 7,077 మంది గౌరవ వేతనం తీసుకునే సిబ్బంది ఉన్నారు. అలాగే 2,214 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 1,124 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఉపాధి హామీ డబ్బులు పొందుతున్నారు. మొత్తం 9,135 మంది ఉద్యోగులు ఇండ్లు పొందినట్టు లేదా మంజూరు చేయించుకు న్నట్టు డేటాలో తేలింది. వీరిలో 5,177 మంది హానరోరియం సిబ్బంది కాగా, 2,256 మంది కాంట్రాక్ట్, 1,371 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ఇక 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద 1,444 మంది ఉద్యోగులు లబ్ధి పొందుతుండగా, వారిలోనూ హానరోరియం (954), కాంట్రాక్ట్(328) సిబ్బందే అధికంగా ఉన్నారు. డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్, మినిమమ్ టైమ్‌స్కేల్, స్టేట్ స్కేల్ కింద జీతాలు తీసుకుంటున్న రెగ్యులర్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ ఉద్యోగులకు.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను "తక్షణమే నిలిపివేయాలి" అని నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. వీరు నిబంధనల ప్రకారం అనర్హుల ని తేల్చిచెప్పారు.

# ఇండియాలో కొత్తగా 3 విమానయాన సంస్థలు



న్యూఢిల్లీ,: ఇండిగో సంస్థ చేసిన నిర్వాకం వల్ల దేశంలో ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడింది. దేశంలోని అన్ని విమానాశ్రయాలలో ప్రయాణికులు గంటల తరబడి పడికాపులు కాయాల్సి వచ్చింది. దీంతో భారత్ పరువు పోయింది. ఫలితంగా భారత ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంది. ప్రతిపక్షాల అయితే కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాయి. ఒకానొక దశలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చిందిఇండిగో సంస్థ ఇచ్చిన షాక్ నుంచి కేంద్ర ప్రభుత్వం త్వరగానే మేల్కొంది. నేపథ్యంలో దేశంలో మరో రెండు విమాన సంస్థలకు పౌర విమానయాన శాఖ అనుమతులు ఇచ్చింది.

ఆల్ హింద్ ఎయిర్, ఫ్లై ఎక్స్ ప్రెస్ సంస్థలకు కేంద్రం అనుమతి ఇచ్చింది. పౌర విమానయాన శాఖ నుంచి ఈ సంస్థలకు నిరభ్యంతర పత్రాలు కూడా మంజూరయ్యాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మరో సంస్థ శంక్ ఎయిర్ అనే సంస్థకు కూడా ఇప్పటికే కేంద్రం నిరంతర పత్రం ఇచ్చింది. వచ్చేయడాల నుంచి ఆ సంస్థ కార్యకలాపాలు మొదలు పెట్టనుంది.ఇటీవల దేశీయ ఇండిగో సంస్థలో సంక్షోభం ఏర్పడింది. దీంతో దేశవ్యాప్తంగా కొద్ది రోజులపాటు విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో అనేకమంది ప్రయాణికులు విమానాశ్రయాలలో చిక్కుకుపోయారు. ఈ వ్యవహారంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పార్లమెంట్లో సుదీర్ఘంగా ప్రసంగించారు. విమానయాన రంగంలో ఏ సంస్థ పూర్తి స్థాయిలో ఆధిపత్యం కొనసాగించడానికి తాను ఆస్కారం ఇవ్వడం లేదని.. ఇంకా చాలా సంస్థలను ఈ రంగంలోకి ఆహ్వానిస్తున్నట్టు ప్రకటించారు. అంతేకాదు కొత్త సంస్థలు కార్యకలాపాలు సాగించడానికి ఇదే అనుకూలమైన సందర్భం అని ఆయన పేర్కొన్నారు. ఇక మన దేశంలోని విమానయాన రంగంలో ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు 90% వాటా కలిగి ఉన్నాయి. ఇందులో ఇండిగో కే 65% వాటా ఉండడం విశేషం.

కేంద్రం తీసుకొచ్చిన నిబంధనల నేపథ్యంలో ఇండిగో సంస్థ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సర్వీసులను అప్పటికప్పుడు రద్దు చేసింది. కొన్ని సర్వీస్లను దారి మళ్ళించింది. దీంతో దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాలలో ప్రయాణికులు నరకం చూశారు. సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు విమానాశ్రయాలకే పరిమితం కావలసి వచ్చింది. ఈ పరిణామం నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర నిర్ణయం పట్ల ప్రయాణికులనుంచి సానుకూల స్పందన వ్యక్తం అవుతుంది. ఈ నిర్ణయం ఎప్పుడో తీసుకొని ఉంటే బాగుండేదని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

# తమ్మినేనికి చెక్...



**శ్రీకాకుళం,తెలంగాణ దిశ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కట్టు దాటు తోంది. నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకుం టున్నాయి. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు విషయంలో నేతలు చేస్తున్న ప్రకటనలు ప్రకంపనలు రేపుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో తాజాగా సీనియర్ నేత ధర్మాన కృష్ణ దాస్ చేసిన ప్రకటన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల్లో పెట్టినట్టు ఉంది. సీనియర్ నేతగా ఉన్న ధర్మాన కృష్ణ దాస్.. ఆ జిల్లా పార్టీ అధ్యక్షుడు కూడా. అయితే వచ్చే ఎన్నికల్లో తమ్మినేని పోటీ విషయంలో ఆయన చేసిన ప్రకటన మాత్రం పొలిటికల్ వర్గాల్లో హీట్ రేపుతోంది. వచ్చే ఎన్నికల్లో తమ్మినేని సీతారామును తప్పించి మరొకరిని పోటీ చేయిస్తామన్న ధర్మాన కృష్ణ దాస్ ప్రకటనపై దువ్వాడ శ్రీనివాస్ విభిన్న ప్రకటనలు చేస్తున్నారు. కాళింగ సామాజిక వర్గాన్ని తెరపైకి తెస్తున్నారు.కొద్దిరోజుల కిందట దువ్వాడ శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసింది హై కమాండ్. వ్యక్తిగత కుటుంబ వివాదాలతో ఆయనపై వేటు వేయాల్సి వచ్చింది. అయితే దీని వెనుక ధర్మాన బ్రదర్స్ కుట్ర ఉంది అన్నది దువ్వాడ చేస్తున్న ఆరోపణ. కింజరాపు కుటుంబంతో కలిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేస్తున్నారని ఆరోపణ చేస్తున్నారు. తన ఓటమి వెనుక ధర్మాన కుటుంబ హస్తం ఉందని కూడా సంచలన ఆరోపణలు చేశారు. ఈ పరిస్థితుల్లో ధర్మాన బ్రదర్స్ పై పెద్ద యుద్ధమే ప్రకటించారు దువ్వాడ. దానికి కాళింగ సామాజిక వర్గం ను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం మొదలుపెట్టారు. ఆ సామాజిక వర్గం ద్వారానే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రీఎంట్రీ ఇవ్వడానికి ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు.అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా ఉండేవారు. ఆయనను తప్పించి యువకుడైన చింతాడ రవికుమార్ కు ఆ బాధ్యతలు అప్పగించారు జగన్మోహన్ రెడ్డి. అప్పటినుంచి తమ్మినేని సీతారాం కూడా మనస్థాపంతో ఉంటూ వస్తున్నారు. ఆయన సైతం కాళింగ సామాజిక వర్గానికి చెందిన నేత. ఇటువంటి పరిస్థితుల్లో టెక్కలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశానికి జిల్లా అధ్యక్షుడి హోదాలో హాజరయ్యారు కృష్ణదాస్. ఈ క్రమంలో వచ్చే పార్లమెంటరీ ఎన్నికల్లో రామ్మోహన్ నాయుడుకు ధీటుగా సరైన అభ్యర్థిని రంగంలోకి దించుతామని చెప్పుకొచ్చారు. అయితే వచ్చే ఎన్నికల్లో ఎంపీగా తమ్మినేని పోటీ చేస్తారని ప్రచారం నడిచింది. అయితే ఆయనకు పెద్దల సభకు కానీ ఎమ్మెల్సీ పదవి గానీ ఇస్తామని కృష్ణ దాస్ చెప్పడం దువ్వాడ శ్రీనివాస్ ఆయుధంగా మలుచుకున్నారు. కాళింగ సామాజిక వర్గాన్ని తరుపైకి తెస్తూ.. కింజరాపు, ధర్మాన బ్రదర్స్ ను కేడి బ్రదర్స్ తో పోల్చారు. వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నేరుగా హెచ్చరించలేదు. కానీ ధర్మాన బ్రదర్స్ కు హెచ్చరించడం ద్వారా హై కమాండ్ కు పరోక్ష సంకేతాలు పంపగలిగారు.

Volume : 3 Issue No. 204 తెలంగాణ దిశ FRIDAY, FEBRUARY, 6, 2026 శుక్రవారం, ఫిబ్రవరి, 6, 2026

# నామినీ నుంచి వారసులకు షేర్ల బదిలీ ఇక సులువు

నామినీ నుంచి చట్టబద్ధ వారసులకు షేర్ల బదిలీ ప్రక్రియను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ సరళతరం చేసింది. ప్రస్తుతం చట్టబద్ధ వారసుడు/వారసురాలికి నామినీ నుంచి సెక్యూరిటీల బదిలీ జరిగితే..కొన్నిసార్లు దీనిని 'ట్రాన్స్‌ఫర్'గా పరిగణించి మూలధన లాభాల పన్ను విధిస్తున్నారు. అయితే ఆదాయపు పన్ను చట్టం-1961లోని సెక్షన్ 47(3) ప్రకారం.. ఈ తరహా బదిలీలకు పన్ను మినహాయింపు ఉండాలి. తర్వాత రిఫండ్ క్లెయిము చేసుకోవడానికి నామినీకి అవకాశం ఉన్నా.. ముందుగా పన్ను చెల్లించడం అసౌకర్యాన్ని కలిగిస్తోంది. దీన్ని పరిష్కరించడం కోసం కొత్త రిపోర్టింగ్ కోడ్ 'టీఎల్‌హెచ్' (ట్రాన్స్‌మిషన్ టు లీగల్ హెయిర్స్)ను ఒక కార్యాచరణ బృందం సిఫారసు చేసింది. తద్వారా ఇటువంటి షేర్లు బదిలీ అయినప్పుడు పన్ను పడకుండా ఉంటుంది. ఈ విషయాన్ని సీబీడీటీ దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు సెబీ తెలిపింది. 2026 జనవరి 1 నుంచి అన్ని ఆర్‌టీఏలు, లిస్టెడ్ కంపెనీలు, డిపాజిటరీలు, డిపాజిటరీ పార్టిసిపెంట్లు ఈ తరహా లావాదేవీలను సీబీడీటీకి రిపోర్ట్ చేసే సమయంలో టీఎల్‌హెచ్ కోడ్‌ను వాడాలి.

ప్రస్తుతం చట్టబద్ధ వారసుడు/వారసురాలికి నామినీ నుంచి సెక్యూరిటీల బదిలీ జరిగితే..కొన్నిసార్లు దీనిని 'ట్రాన్స్‌ఫర్'గా పరిగణించి మూలధన లాభాల పన్ను విధిస్తున్నారు. అయితే ఆదాయపు పన్ను చట్టం-1961లోని సెక్షన్ 47(3) ప్రకారం.. ఈ తరహా బదిలీలకు పన్ను మినహాయింపు ఉండాలి. తర్వాత రిఫండ్ క్లెయిము చేసుకోవడానికి నామినీకి అవకాశం ఉన్నా.. ముందుగా పన్ను చెల్లించడం అసౌకర్యాన్ని కలిగిస్తోంది. దీన్ని పరిష్కరించడం కోసం కొత్త రిపోర్టింగ్ కోడ్ 'టీఎల్‌హెచ్' (ట్రాన్స్‌మిషన్ టు లీగల్ హెయిర్స్)ను ఒక కార్యాచరణ బృందం సిఫారసు చేసింది. తద్వారా ఇటువంటి షేర్లు బదిలీ అయినప్పుడు పన్ను పడకుండా ఉంటుంది. ఈ విషయాన్ని సీబీడీటీ దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు సెబీ తెలిపింది. ఏఐఎఫ్ (ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్) వ్యవస్థలో పారదర్శకత ప్రోత్సహించడం కోసం ఏఐఎఫ్‌లు క్రమం తప్పకుండా తమ యూనిట్ల ఎన్ఏవీ (నెట్ అసెట్ వేల్యూ)లను డిపాజిటరీ వ్యవస్థలో అప్‌టేడ్ చేయాలని సెబీ ప్రతిపాదించింది.



## సెబీ క్లీన్‌చిట్‌తో రూ. 69 వేల కోట్లు పెరిగిన అదానీ గ్రూప్ మార్కెట్ విలువ...




అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అదానీ గ్రూప్‌పై చేసిన ఆరోపణలు నిరాధారమని తాజాగా భారతీయ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ప్రకటించిన సంగతి తెలిసిందే.

మిగిలిన వాటిలో సంఘి ఇండస్ట్రీస్, ఏసీసీ లాంటి కంపెనీలు కూడా మెరుగైన ర్యాలీని చూశాయి. కాగా, 2023 జనవరిలో అదానీ గ్రూప్ ఇన్‌సైడర్ ట్రేడింగ్, మార్కెట్ అవకతవకలు, పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిందని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ సంచలన ఆరోపణలు చేసింది. ఈ ప్రకటనతో శుక్రవారం ఒక్కరోజే అదానీ గ్రూప్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 69,000 కోట్లకు పైగా పెరిగింది. అదానీ గ్రూప్‌పై ఆరోపణలను సెబీ క్లియర్ చేయడంతో ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ పుంజుకుంది. అత్యధికంగా లాభాలను చూసిన కంపెనీల్లో అదానీ పవర్ షేర్ 12.40 శాతం పెరగ్గా, అదానీ టోటల్ గ్యాస్ 7.35 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 5.33 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 5.04 శాతం రాణించాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 4.70 శాతం పెరిగాయి. మిగిలిన వాటిలో సంఘి ఇండస్ట్రీస్, ఏసీసీ లాంటి కంపెనీలు కూడా మెరుగైన ర్యాలీని చూశాయి. కాగా, 2023 జనవరిలో అదానీ గ్రూప్ ఇన్‌సైడర్ ట్రేడింగ్, మార్కెట్ అవకతవకలు, పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిందని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్‌లో పలు కంపెనీల నుంచి నిధులను ఆడికార్ప్, మైల్‌స్టోన్ ట్రేడ్‌లింక్స్, రేవర్‌ఇన్‌ఫ్రా ద్వారా లిస్టెడ్ కంపెనీలైన అదానీ పవర్, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లోకి మళ్లించారని కూడా ఆరోపించింది. అయితే, దీనిపై గతంలో సుప్రీంకోర్టు కూడా అలాంటి ఉల్లంఘనలు జరగలేదని చెప్పడం, తాజాగా సెబీ దర్యాప్తులో అవకతవకలు జరగలేదని తేలడంతో అదానీ గ్రూప్‌నకు భారీ ఉపశమనం లభించింది.

## ఫైనాన్సియల్ డిస్ట్రిక్‌లో అద్దెలకు భలే డిమాండ్...



నగరంలో ప్రముఖ వ్యాపార కేంద్రంగా మారుతోన్న ఫైనాన్సియల్ డిస్ట్రిక్‌లో నివాసాలకు, అద్దెలకు భారీగా డిమాండ్ పెరుగుతోందని ప్రీమియం రియల్ ఎస్టేట్ కంపెనీ ఎఎస్‌బిఎల్ వ్యవస్థాపకులు, సీఈఓ అజితేష్ కొరుపోలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అజితేష్ మాట్లాడుతూ.. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25లో ఫైనాన్సియల్ డిస్ట్రిక్‌లో 3 గదుల నివాసాల అద్దెలు ఏకంగా 25.7 శాతంగా పెరిగాయన్నారు. పెట్టుబడులపై రాబడి 4-6 శాతానికి చేరుకుందని.. ఇది హైదరాబాద్‌లోని సగటు రాబడి 2-3 కంటె రెట్టింపు అని తెలిపారు. ఈ ప్రాంతంలో తమ సంస్థ నిర్మిస్తోన్న ఎఎస్‌బిఎల్ లాఫ్ట్ ప్రాజెక్టుకు విశేష స్పందన లభిస్తోందన్నారు. 5 ఎకరాల్లో జి ప్లస్ 45 ఫ్లోర్లలో 856 నివాసాలతో అందుబాటులోకి తెస్తోన్న ఈ ప్రాజెక్టును 2025 డిసెంబర్ కల్లా పూర్తి చేసి వినియోగదారులకు అందించనున్నామని చెప్పారు.

1700-1900 చదరపు అడుగుల విస్తీర్ణలో ప్లాట్లను నిర్మిస్తున్నామని చెప్పారు. చదరపు అడుగు ధరను రూ.11000గా నిర్ణయించామన్నారు. ఈ ప్రాజెక్టు స్థలానికి రూ.250 కోట్లు, అభివృద్ధికి మరో రూ.250 కోట్లను వెచ్చిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో వచ్చే రెండు, మూడేళ్లలో ఇక్కడ 90వేల నుంచి లక్ష ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. దాదాపు 26వేల మంది ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి గూగుల్‌కు చెందిన 33 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త క్యాంపస్ రానుందన్నారు. మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఆపిల్, టీసీఎస్ తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయన్నారు.

## మళ్లీ జాబ్‌లో చేరండి.. మహిళా నిపుణులకు ఐటీ కంపెనీల ఆఫర్లు




మళ్లీ ఉద్యోగానికి రావాలనుకుంటున్న మహిళా నిపుణుల కోసం 'రీస్టార్ట్ విత్ ఇన్ఫోసిస్' పేరిట ప్రత్యేక నియామక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ప్రముఖ ఐటీ కంపెనీ అయిన ఇన్ఫోసిస్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ నియామకాలకు అర్హత సాధించాలంటే, మహిళా అభ్యర్థులకు కనీసం రెండు సంవత్సరాల పని అనుభవం కలిగి ఉండాలి. కనీసం 6 నెలల పాటు విరామంలో ఉండాలని కంపెనీ రూల్ పెట్టింది. జావా, .నెట్, ఎస్ఏపీ, ఒరాకిల్, సేల్స్‌ఫోర్స్, పెగాసస్, రియాక్ట్, పైథాన్, యాంగ్యులర్, ఇన్ఫర్మేటికా, సెలానియం టెస్టింగ్‌లలో డెవలపర్, టెక్ లీడ్, మేనేజర్ స్థానాలకు మహిళా ఉద్యోగులను ఆహ్వానిస్తుంది. పెళ్లయిన తర్వాత పిల్లలు, కుటుంబ బాధ్యలతో చాలా మంది మహిళలు జాబ్ కి బ్రేక్ వేస్తుంటారు. తర్వాత వారు ఒక్కసారిగా మళ్లీ జాబ్ లో జాయిన్ అవ్వాలనుకున్న జాబ్ దొరకక చాలా ఇబ్బందులు పడతారు. వారి కోసేమే ఇన్ఫోసిస్ మంచి ఆఫర్ ప్రకటించింది. 'రీస్టార్ట్ విత్ ఇన్ఫోసిస్' పేరుతో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. తమ ఉద్యోగుల్లో మహిళల సంఖ్యను పెంచడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. 2030కు మొత్తం ఉద్యోగుల్లో 45% మంది మహిళలు ఉండాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఇన్ఫోసిస్‌లో దాదాపు 3,23,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇందులో మహిళల వాటా 39 శాతంగా ఉంది. విజయవంతమైన రిఫరల్స్ ఇచ్చిన తమ ఉద్యోగులకు రూ.50,000 వరకు ప్రోత్సాహకాలను సంస్థ అందిస్తోంది. ఫిబ్రవరిలో మహిళలను తీసుకునేందుకు 'రీఇగ్నైట్ 2025' కార్యక్రమాన్ని టాటా టెక్నాలజీస్ ఏర్పాటు చేసింది. 'రిటర్న్‌షిప్' పేరుతో హెచ్‌సీఎల్ టెక్ ఓ ప్రోగ్రాంను ప్రారంభించింది. యాక్సెంచర్ ఇండియా 'కెరీర్ రీబూట్', విప్రో'బిగిన్ ఎగైన్' కార్యక్రమాలు కూడా ఇదే కోవలోకి వస్తాయని ఐటీ నిపుణులు వెల్లడించారు.

## అత్యధిక బంగారం నిల్వలున్న దేశాలివే.. భారత్‌కు 8వ ర్యాంక్



బంగారం నిల్వలు ఏ దేశానికైనా ఆర్థిక స్థిరత్వానికి చాలా కీలకం. ఈ కారణంతోనే ప్రతిదేశం ఎప్పటికప్పుడు బంగారాన్ని నిల్వ చేసుకుంటాయి. అయితే, గతంలో కంటే ఇటీవల కొన్నేళ్లలో చాలా దేశాల సెంట్రల్ బ్యాంకులు విపరీతంగా పసిడి నిల్వలను పెంచుకుంటున్నాయి. ముఖ్యంగా ఇటీవల భౌగోళిక రాజకీయ పరిణామాలు, వాణిజ్య సవాళ్లు, ఆర్థిక అనిశ్చితి, యుద్ధ పరిస్థితుల మధ్య అనేక దేశాలు వీలైనంత ఎక్కువ

బంగారం నిల్వలకు ఆసక్తిగా ఉన్నాయి. తాజా అత్యధికంగా బంగారు నిలలు ఉన్న ఎనిమిది దేశాల జాబితాను ప్రపంచ స్వర్ణ మండలి(డబ్ల్యూజీసీ) విడుదల చేసింది. ఆ డేటా ప్రకారం భారత్ స్థానం ఎక్కడ ఉందో తెలుసుకుందాం.

ఈ జాబితాలో అమెరికా 8,133.5 మెట్రిక్ టన్నులతో అగ్రస్థానంలో ఉంది. ఈ మొత్తం విదేశీ మారక నిల్వలలో దాదాపు 71 శాతం వాటా కలిగి ఉంది. తర్వాత స్థానంలో జర్మనీ 3,351.5 మెట్రిక్ టన్నులు, విదేశీ మారక నిల్వలలో దాదాపు 70.6 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది. మూడో స్థానంలో ఇటలీ 2,451.8 మెట్రిక్ టన్నులతో మొత్తం విదేశీ మారక నిల్వలలో దాదాపు 67.5 శాతం, 2,437 మెట్రిక్ టన్నులు, విదేశీ మారక నిల్వలలో దాదాపు 68.6 శాతం వాటాతో ఫ్రాన్స్, 2,335.9 మెట్రిక్ టన్నులు, విదేశీ మారక నిల్వలలో దాదాపు 28.1 శాతం వాటాతో రష్యా, 2,279.6 మెట్రిక్ టన్నులు, విదేశీ మారక నిల్వలలో దాదాపు 4.6 శాతం వాటాతో చైనా, 1,040 మెట్రిక్ టన్నులు, విదేశీ మారకపు నిల్వలలో దాదాపు 8 శాతం వాటాతో స్విట్జర్లాండ్, 876.2 మెట్రిక్ టన్నులు, విదేశీ మారక నిల్వలలో దాదాపు 9 శాతం వాటాతో భారత్ టాప్-8 ర్యాంకుల్లో ఉన్నాయి.

## రూ. 18 వేల వరకు ధరలు తగ్గించిన సుజుకి మోటార్‌సైకిల్



ప్రముఖ టూ-వీలర్ కంపెనీ సుజుకి మోటార్ సైకిల్ ఇండియా శుక్రవారం జీఎస్టీ సంస్కరణలో భాగంగా ధరలను తగ్గించినట్టు ప్రకటించింది. తన అన్ని మోడళ్లపై గరిష్ఠంగా రూ. 18,024 వరకు తగ్గించినట్టు తెలిపింది.

జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రయోజనాలను పూర్తిగా అందిస్తామని కంపెనీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. సవరించిన ధరలు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. ద్విచక్ర వాహనాలతో పాటు, విడిభాగాలు, ఇతర పరికరాలపై తగ్గిన జీఎస్టీతో నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. ఇది పరిశ్రమలో డిమాండ్ పెరుగుదలకు వీలు కల్పిస్తుందని కంపెనీ వైస్-ప్రెసిడెంట్, సేల్స్ అండ్ మార్కెటింగ్ దీపక్ ముత్రేజా అన్నారు. పండుగ సీజన్ సమయంలో ధరల తగ్గింపు వల్ల కస్టమర్ల సెంటిమెంట్ మరింత పెరుగుతుందని, అందుకే తమ పోర్ట్‌ఫోలియోలోని వాహనాలు ఆకర్షణీయంగా మారుతాయి, మొత్తంగా టూవీలర్ వాహన మార్కెట్లో గిరాకీకి ప్రోత్సాహం లభిస్తుందని భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## రేపటిలోగా అమెరికా వచ్చేయండి.. హెచ్-1బీ వీసాదారులకు మైక్రోసాఫ్ట్ ఆదేశాలు..

హెచ్-1బీ వీసాదారుల వార్షిక రుసుం లక్ష డాలర్లు విధిస్తూ యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ నేపథ్యంలో టెక్ కంపెనీలు అలర్ట్ అయ్యాయి. ఇతర దేశాల్లో ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు రేపటి (సెప్టెంబరు 21)లోపు అమెరికాకు తిరిగి రావాలని మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ మేరకు అంతర్గత ఈ-మెయిల్ పంపించినట్లు రాయిటర్స్ కథనాలు ప్రచురించింది. అయితే, యూఎస్‌లోనే విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు మంచి భవిష్యత్ కోసం ఇక్కడే తమ పనిని కొనసాగించాలని ఆ సంస్థ సూచించినట్లు తెలుస్తుంది. అయితే, డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో ఐటీ రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందనే ఆందోళనల నేపథ్యంలోనే మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు ఈ మేరకు సూచనలు జారీ చేసింది. దీంతో పాటు ప్రముఖ టెక్ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లాంటి సంస్థలు నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను అమెరికా ప్రాజెక్టులలో ఉంచడానికి చాలా కాలంగా హెచ్-1బీ వీసాలను ఉపయోగిస్తున్నాయి. కాగా, హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు లాటరీ విధానం ఉంది.. తొలుత లాటరీ దరఖాస్తుకు సాధారణ ఛార్జీలు కట్టాల్సి




ఉండేది.. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉండేది. చాలా సందర్భాల్లో కంపెనీలే వీసా ఛార్జీలను భరిస్తుంటాయి. తాజాగా, ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఐటీ కంపెనీలకు పెను భారంగా మారబోతుంది. ఇకపై యూఎస్ వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవడానికి జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# పరిశుభ్రత, సమతుల ఆహారమే కీలకం



ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) నివేదిక ప్రకారం అంటువ్యాధుల కారణంగా 71 శాతం మంది మృత్యువాత పడుతున్నారు. మనదేశంలో 63 శాతం మంది చనిపోతున్నారు. అంటువ్యాధుల కారకాలను ముందస్తుగా గుర్తించటం, వ్యాధుల ముప్పును ముందుగానే అంచనా వేయటం, విస్తృత వేగంతో వాటిని ఎదుర్కొనే చర్యలపై పలు ప్రపంచవ్యాప్త ఆరోగ్య సంస్థలు పరిశోధనలు కొనసాగిస్తూనే ఉన్నాయి.

మన శరీరంలో అంతర్లీనంగా అద్భుతమైన రోగనిరోధక వ్యవస్థ ఉంటుంది. సూక్ష్మజీవులు, వ్యాధికారకాల నుంచి ఆరోగ్యాన్ని నిరంతరం కాపాడే కవచమిదే. కణాలు, వివిధ అవయవాలు, ప్రతిరక్షకాలతో కూడిన ఈ వ్యవస్థ శరీరంలోకి ప్రవేశించే హానికరమైన వాటిని గుర్తించి ఎదుర్కొంటుంది. శరీర కణజాలం నుంచి అనవసరమైన పదార్థాలను వేరుచేసి వ్యాధుల నుంచి రక్షిస్తుంది. పుట్టుకతో వచ్చే రోగనిరోధక వ్యవస్థకు తోడు మనిషి పెరిగేకొద్దీ నిర్దిష్ట వ్యాధి కారకాలను ఎదుర్కోవడానికి టీకాలు అవసరమవుతాయి. సకాలంలో వీటిని తీసుకోకపోతే పలు అంటురోగాలు, ప్రాణాంతక వ్యాధులు, జన్యుపరమైన రుగ్మతలు వంటివి ఉధృతమవుతుంటాయి.

కరోనా పరిణామాల తర్వాత ఏటేటా ప్రపంచవ్యాప్తంగా వివిధ అంటువ్యాధులు (ఇన్ఫెక్షన్ డిసీజెస్) ప్రబలుతూ ప్రజలను భయానికి గురి చేస్తున్నాయి. పలు రకాల వైరస్‌లు విస్తరిస్తూ భయోత్పాతానికి గురిచేస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) కొత్త వైరస్‌ల తాలూకా వివరాలను వెల్లడిస్తూ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయమై కూడా హెచ్చరికలు సైతం జారీచేస్తోంది. ప్రపంచంలోని పలు సంస్థల నుంచి వచ్చిన పరిశోధనా ఫలితాలు, నియంత్రణకు తీసుకోవాల్సిన కృషి గురించి వివరిస్తోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలు రకాల వైరస్‌లు విజృంభిస్తుండగా, మిలియన్ల వైరస్‌లు మామూలుగానే ఉన్నట్లుగా సమాచారం. జంతువులు, పక్షులకు వ్యాపించే ఇలాంటి వైరస్‌లు ఎప్పుడైనా మానవాళిపై ప్రభావాన్ని చూపించొచ్చు. ఇప్పటికే ఎబోలా, జికా వైరస్, డింగా డింగా జబ్బు, స్క్రబ్‌టైఫస్ వంటివి ఇప్పటికే ఉన్నాయి.

అంటువ్యాధులు–అప్రమత్తం: ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అంటువ్యాధుల్లో సూక్ష్మక్రిములు (బ్యాక్టీరియా), వైరస్, ఫంగస్, పరాన్న జీవికి సంబంధించినవి. అంటువ్యాధి కాకుండా మిగిలిన జబ్బులైన వాటిలో జీవన శైలికి సంబంధించినవి షుగర్, గుండె జబ్బులు, బిపి వంటివి. మానసిక వ్యాధుల్లో డిప్రెషన్, యాంగ్జైటీ, వాతావరణంతో వచ్చే జబ్బుల్లో ఫుడ్ పాయిజన్, కలుషిత నీటి వ్యాధులు, ఆహార లోపంతో వచ్చే జబ్బులు (న్యూట్రీషనల్ డిసీజెస్)లో ఊబకాయం, విటమిన్ లోపంతో వచ్చేవి ఉన్నాయి. వీటిలో ఎక్కువ మానవ నిర్లక్ష్యం తో వచ్చేవే ఎక్కువ. ముందస్తుగా జీవనశైలికి సంబంధించిన మార్పు లు, జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా కొన్ని ఎపిడమిక్స్ (అంటువ్యాధు లు) నుంచి బయటపడొచ్చు. ఎండమిక్స్ (ప్రదేశం వాతావరణం), పాండమిక్ (మహమ్మారి)గా చెప్పుకునే వ్యాధులతో జాగ్రత్తలు తీసుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు సమన్వయంతో అంటువ్యాధులకు సంబంధించిన పరిశోధనల్లో టీకాలు, చికిత్సకు కావాల్సిన పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నా యి. ప్రతిఒక్కరూ తమ వంతుగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం మేలు. కంగారుపడొద్దు: ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ప్రతి ఒక్కరూ ఏడాదికి రెండుసార్లు ఐదు రకాల రక్త పరీక్షలు చేయించుకోవటం మేలు.

కంప్లీట్ బ్లడ్ కౌంట్ (సిబిసి) పరీక్ష : రక్తంలో ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు, ప్లేట్‌లెట్ల సంఖ్యను తెలుసుకోవడానికి సిబిసి పరీక్ష దోహదపడుతుంది. ఆరోగ్యం, రక్తహీనత, అంటువ్యాధులు, రక్తం గడ్డకట్టడానికి సంబంధించిన రుగ్మతల నిర్ధారణ గురించి అవసరమైన విషయాలు తెలుస్తాయి. శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని తెలుసుకోవచ్చు. లిపిడ్ ప్రొఫైల్ : ఈ పరీక్షను అందరూ చేయించుకోవటం మంచిది. కొలెస్ట్రాల్ స్థాయిలు, గుండె ఆరోగ్యానికి సంబంధించిన ఇతర లిపిడ్ మార్కర్లను అంచనా వేయొచ్చు. గుండె సంబంధిత సమస్యల తీవ్రతను అంచనా వేయొచ్చు.

గ్లూకోజ్ పరీక్ష : రక్తంలో చక్కెర స్థాయిలను అంచనా వేయడానికి, మధుమేహం లేదా ప్రీడయాబెటిస్‌ను గుర్తించడంలో ఈ పరీక్ష సహాయపడుతుంది. ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ (ఎఫ్‌బిఎస్). ఇందుకోసం ఖాళీ కడుపుతో ఉన్న సమయంలో పరీక్ష కోసం రక్తం తీసుకుంటారు. ఈ పరీక్ష ద్వారా శరీరానికి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించే స్థాయిని తెలుసుకోవచ్చు. కంట్రోల్ చేసే కెపాసిటీని తెలుసుకోవచ్చు.

హిమోగ్లోబిన్ ఏ1సి : ఈ పరీక్ష ద్వారా రెండు నుంచి మూడు నెలల్లో రక్తంలో చక్కెర స్థాయిలను తెలుసుకోవచ్చు. ఒకవేళ మధుమేహం లేదాప్రీ డయాబెటిస్ గుర్తించొచ్చు. సరైన చికిత్సతీసుకోవడంవల్ల గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు, నరాలు దెబ్బతినకుండా కాపాడుకోవచ్చు. చికిత్సలే మేలు: ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలొచ్చినా నిర్లక్ష్యం చేయకుండా సొంత వైద్యం కాకుండా వైద్యులను సంప్రదించటం మేలు.

త్వరితగతిన వ్యాధి నిర్ధారణ చేసుకుని చికిత్స పొందడం ద్వారా వ్యాధి త్వరగా నయం చేసుకోవచ్చు. వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

చలివాతావరణంలో చికున్ గున్యా, టైఫాయిడ్, మలేరియా, డెంగీ, మెదడువాపు, కలరా మొదలగు వ్యాధులు వస్తాయి. దగ్గు, జ్వరం, నొప్పులు, వాంతులు, విరోచనాలు లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే డాక్టర్‌ను సంప్రదించి చికిత్స చేయించుకోవాలి.

## ఫస్ట్ నుంచి ఇంటింటి సర్వే



**ఒంగోలు,తెలంగాణ దిశ :** ఏపీలోని కూటమి ప్రభుత్వం పేద వర్గాల ప్రజలు, మహిళల ఆర్థిక అభివృద్ధికోసం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఈ క్రమంలో అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటుంది. అయితే, తాజాగా.. ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రతి ఇంటి వివరాలను ప్రభుత్వ రికార్డులలో ఖచ్చితంగా నమోదు చేసేందుకు ఈ సర్వే నిర్వహించనున్నారు. ఏకీకృత కుటుంబ సర్వే –జఈూ ప్రారంభిస్తున్నట్లు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ నెల చివరి వారం నుంచి ఏకీకృత కుటుంబ సర్వే ప్రారంభమవుతుందని ప్రభుత్వం వెల్లడించిందిపట్టణాల్లో సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేయనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ప్రస్తుత పరిస్థితిని తెలుసుకుని రికార్డులను సిబ్బంది నవీకరించనున్నారు. అర్హత కలిగిన కుటుంబం, వ్యక్తి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడమే లక్ష్యంగా ఈ సర్వేను ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సర్వే ద్వారా వచ్చిన సమాచారం ఆధారంగా నిజమైన అర్హులను ప్రభుత్వం గుర్తించనుంది. ప్రభుత్వ సమాచారం కచ్చితత్వం, పరిపూర్ణతను మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహించనుంది. కుటుంబ వివరాలను నేరుగా ఇంటి వద్దకు వెళ్లి సిబ్బంది పొందుపర్చనున్నారు. ప్రభుత్వం ఖచ్చితంగా డేటా రూపొందించడం సహా పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుంది. ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రభుత్వ సిబ్బంది సర్వేను చేపట్టనున్నారు. తద్వారా సమాచారం ఖచ్చితంగా నమోదు అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ప్రభుత్వ పాలన మరింత పారదర్శకంగా సాగేందుకు సర్వే ఉపయోగపడుతుందని ప్రభుత్వం తెలిపింది. అర్హులైన అన్ని కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు, సేవలను అందించేందుకు ఈ సర్వే చేస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

## బెజవాడలో 51 పంచాయితీల విలీనం

**విజయవాడ,తెలంగాణ దిశ :**అమరావతి రాజధాని నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. రాజధానిలో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబా బు ప్రణాళిక. మరోవైపు విజయవాడ,గుం టూరునగరాలతో అమరావతి ని కలుపుతూ అభివృద్ధి చేస్తారని అంతా భావించారు. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వేరే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. అమరావతికి ఇంకా నగర రూపురేఖలు ఏర్పడకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఆలోచిస్తోంది. పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు ఐటీకంపెనీలను తీసుకురావాలన్న ఆలోచనతోఉంది. అందుకే ఇప్పుడు విజయవాడ ను గుర్తించి గ్రేటర్ గా మార్చాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దాదాపు 75 గ్రామ పంచాయతీలను విజయవాడ నగరపాలక సంస్థలో విలీన ప్రతిపాదన త్వరలో అమలు చేయనున్నట్లు సమాచారం. విజయ వాడ మున్సిపల్ కార్పొరేషన్ ను గ్రేటర్ సివిక్ బాడీగా అప్గ్రేడ్ చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సీఎం చంద్రబాబు నాయుడు ను కలిసి మహా విజయవాడ ప్రతిపాదన లను అందించారు. దీంతో విజయవాడ మహానగరం ఆవిర్భావానికి అడుగులు పడినట్లు అయింది. 2017లో నగరపాలక మండలి 51 పంచాయితీల విలీనం ప్రతిపాదన చేయగా.. ఇప్పుడు ఆ జాబితాలో మరో 24 పంచాయితీలను చేర్చారు. దీంతో విజయవాడ ప్రస్తుత జనాభా 23.5 లక్షల నుంచి రెట్టింపు కానుంది. నగర పరిమాణం ఐదు రెట్లు పెరగనుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోదిస్తే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రస్తుతం ఉన్న 61.8 చదరపు కిలోమీటర్ల నుంచి.. 500 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది. ఈ విలీన ప్రతిపాదనను ఏపీ ప్రభుత్వం ఆమోదిస్తే.. విశాఖపట్నందాటి రాష్ట్రంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ గా విజయవాడ అవతరించనుంది. అయితే ఈ విలీన ప్రతిపాదనను చాలామంది వ్యతిరేకిస్తున్నారు. విలీనం కాకుండా వికేంద్రీకరణ కావాలని కోరుతున్నారు. ఈ ప్రతిపాదనపై పౌర సంఘాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం విజయవాడ ఆంధ్రప్రదేశ్ లో రెండో అతిపెద్ద నగరంగా ఉంది. గ్రేటర్ ప్రస్తావన వచ్చినప్పుడల్లా కొన్ని వర్గాలు వ్యతిరేకించడం జరుగుతోంది. గతంలో హైదరాబాద్ విషయంలో కూడా ఇలానే జరిగింది. ప్రభుత్వం మాత్రం స్ట్రాంగ్ గా నిర్ణయించుకుంటే మాత్రం విజయవాడ గ్రేటర్ గా మారడం ఖాయం. తాజాగా విజయవాడను గ్రేటర్ సిటీగామార్చాలన్న ప్రతిపాదన వచ్చిన నేపథ్యంలో.. అమరావతిలో కలపాలన్న డిమాండ్ తెరమరుగు అయినట్టే. అయితే ఇప్పుడు రాష్ట్రానికి రాజధానికి దగ్గరగా ఒక నగరం అవసరం. ఐటీ పరిశ్రమలన్నీ విశాఖకు వెళ్ళిపోతున్నాయి. రాయలసీమలో తయారీపరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. ఈ క్రమంలో అమరావతిరాజధానిలో ఎటువంటి పెట్టుబడులు లేవన్న విమర్శలు వస్తున్నాయి. అందుకే గ్రేటర్ విజయవాడ ప్రతిపాదనను ఆమోదించి.. మహానగరంలో పెట్టుబడులు ఆకర్షించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## గుంటూరు వేదికగా ప్రపంచ తెలుగు మహాసభలు

**గుంటూరు,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం మూడో ప్రపంచ తెలుగు మహాసభలు–2026 గుంటూరు జిల్లాలో జరగనున్నాయి. జనవరి 3, 4, 5 తేదీల్లో జరిగే ఈ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్‌హెచ్–16 పక్కనే ఉన్న శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఈ వేడుకలకు ఆతిథ్యమివ్వనుంది. ఈ సభలకు తెలుగువారి అనురాగ సంగమంగా నామకరణం చేశారు. ప్రజా గాయకుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ గత కొన్ని నెలలుగా మహాసభలను విజయవంతం చేసేందుకు శ్రమిస్తున్నారు. 40 దేశాలకు చెందిన 62 తెలుగు సంఘాలకు ఇప్పటికే ఆహ్వానాలు పంపగా తాము తప్పక పాల్గొంటామని ఆయా అసోసియేషన్‌లు సమాచారం పంపాయి. మూడు రోజుల పాటు మొత్తం 22 సాహితి సదస్సులు జరుగుతాయి. 4వ తేదీన ఉత్తరాఖండ్ నుంచి వచ్చే ఆదిశంకర పీఠాధిపతుల ప్రవచనం ఉంటుంది. నాలుగు రాష్ట్రాల గవర్నర్లు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఎన్టీఆర్ పేరిట ప్రధాన వేదిక ఏర్పాటు చేశారు. మూడు రోజుల్లో లక్ష మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

## రామన్నగూడెంలో జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**ఆత్మకూరు.ఎస్,తెలంగాణ దిశ :** ఆత్మకూరు.ఎస్ మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బత్తుల రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవాల పెంపకందారులు తమ జీవాలకు ప్రభుత్వం వారు ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డా.నాగేంద్ర బాబు, గోపాల మిత్ర సైదులు, సిబ్బంది శ్రీను, రైతులు ఉప్పల రాజమల్లు, శ్యామల లింగయ్య, పొన్నం శ్రీను, గణేశ్, శ్యామల గణేశ్ పాల్గొన్నారు.

## రచ్చకెక్కుతున్న టిక్కెట్ రేసు

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఏపీలో ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైముంది. కానీ ఇప్పటినుంచే కొన్ని నియోజకవర్గాల్లో టికెట్ రేసు రచ్చకెక్కుతోంది. మరీ ముఖ్యంగా టీడీపీలో టికెట్ ఫైట్ మామూలుగా లేదు. గత ఎన్నికల్లోనే దాదాపు 50 మంది నేతలు టికెట్ త్యాగం చేయాల్సి వచ్చింది. ఇందులో 20 మంది వరకు సీనియర్ లీడర్లు పార్టీ గెలుపు కోసం..పొత్తుల్లో సీటును వదులుకోవాల్సి వచ్చింది. మరికొన్ని చోట్ల యువనేతలకు నామినేటెడ్ పోస్టుల హామీ ఇచ్చి టికెట్ రేస్ నుంచి తప్పించారు. ఇంకొందరు వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరుగుతుందని..అప్పుడు కచ్చితంగా టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారు. కట్ చేస్తే అసెంబ్లీ సీట్ల పెంపుపైన స్పష్టత వచ్చింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీలో 50, తెలంగాణలో 34 అసెంబ్లీ సీట్లు పెరగాల్సి ఉంది. ఒక్కో పార్లమెంట్ స్థానం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు పెరగాలి. కానీ 2029 ఎన్నికల్లోపే అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన పూర్తి కాదని కేంద్రం క్లారిటీ ఇచ్చింది. అయితే 2026లో జనగణన చేపడుతుంటంతో ఇప్పుడు అసెంబ్లీ స్థానాల పెంపు చేయకుండా..సెన్సెస్ పూర్తయిన తర్వాత డీలిమిటేషన్ చేయాల ని డిసైడ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వచ్చే అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలు పాత నియోజకవర్గాలతోనే జరుగను న్నాయి. 2029 ఎన్నికల నాటికి అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని ఆశపడ్డ పార్టీలకు, రాజకీయ నేతలకు బిగ్ షాక్ ఇచ్చినట్లు అయింది. 2024లో కూటమిలో భాగస్వామి అయిన టీడీపీ తమ నేతలకు సీట్లు సర్దుబాటు చేసేందుకు నానా అవస్థలు పడింది. గత ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు చేసేందుకు చివరి క్షణం వరకు బుజ్జగింపులు, సామాజిక సమీకరణాలు, పార్టీలో సీనియర్లకు హామీలు చాలా ప్రాసెస్ నడిచింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యత్వాలు, నామినేటెడ్ పోస్టులతో పాటు పార్టీ పదవుల పంపకం కూడా టీడీపీ హైకమాండ్‌కు ఇబ్బందికరంగా మారింది. టీడీపీకి పట్టు ఉండి..లీడర్ స్ట్రాంగ్‌గా ఉన్న చోటే జనసేన, బీజేపీ టికెట్ కోసం పట్టుబట్టడంతో..చాలా మంది తెలుగు తమ్ముళ్లు సీటు త్యాగం చేశాయి. అధికారంలోకి వస్తే ఏదో పదవి దక్కుతుందని ఆశపడి..ఇప్పటికి ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లోపు అసెంబ్లీ సీట్ల పెంపు అయ్యే పని కాదన్న క్లారిటీ వచ్చింది. టీడీపీ హైకమాండ్‌కు ఇప్పటినుంచే గుబులు మొదలైందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికలప్పుడే.. గెలుస్తున్నాం.. అధికారంలోకి వచ్చాక అన్ని విధాలుగా మిమ్మల్ని స్యాటిస్ఫై చేస్తామని కింద మీద పడి హామీ ఒప్పించి టికెట్ త్యాగానికి ఒప్పించారు. ఈ సారి టికెట్ల కేటాయింపు ఎలా.? అసలే ఐదేళ్లు పవర్‌లో ఉంటాం. పైగా అసం తృప్తులు, లీడర్ల వర్గపోరు ఉండనే ఉంది. వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపునకు ఇవన్నీ అడ్డంకిగా మారనున్నాయి. ఏం చేసేదని ఇప్పటినుంచే ఆలోచనలో పడిందట టీడీపీ అధిష్టానం. చాలాచోట్ల కూటమిలో వర్గపోరు నడుస్తోంది. స్టార్టింగ్లో కాస్త రచ్చకెక్కిన లీడర్లు.. అధినేతల ఆదేశాలతో..సర్దుకోకపోయినా..గొడవ అయితే పడట్లేదు. కలిసి పనిచేయడం కూడా అంతంత మాత్రమే. ఇలాంటి పరిస్థితులున్న వేళ..అసెంబ్లీ ఎన్నికల టికెట్ రేసు..ఇప్పటినుంచే కొన్ని నియోజకవర్గా ల్లో కాక రేపుతోంది. అక్కడక్కడ తెలుగు తమ్ముళ్లే తగువ పడుతుంటే.. మరికొన్ని చోట్ల, జనసేన, బీజేపీ నేతలతో టీడీపీ నేతలకు టికెట్ ఫైట్ నడుస్తోంది. ఎన్నికల టైమ్ వచ్చే సరికి టికెట్ రేసు, ఆశావహుల ప్రయత్నాలు జోరందుకోవడం ఖాయం. ఇప్పటినుంచే ప్రత్యామ్నాయం ఆలోచించడం.. సాధ్యమైనంత వరకు లీడర్లకు టికెట్‌పై క్లారిటీ ఇవ్వడం వంటివి టీడీపీ అధిష్టానం మదిలో ఉన్న అస్త్రాలుగా చెబుతున్నారు. గత ఎన్నికల్లో టికెట్ దక్కని వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వడంతో పాటు..కొందరిని పార్టీ పొలిట్ బ్యూరోలోకి.. మరికొందరిని జిల్లా పార్టీ అధ్యక్ష పగ్గాలు..ఇంకొందర్ని ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులుగా పంపించాలనేది బాబు ఆలోచనగా చెబుతున్నారు. సీట్ల సర్దుబాటు విషయంలో వచ్చే సవాళ్లను టీడీపీ అధిష్టానం ఇంకా ఎలా ఫేస్ చేయబోతోందో వేచి చూడాలి మరి.

## సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక



కమాన్ పూర్,తెలంగాణ దిశ : రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు పాలకుర్తి మండలం జిడి నగర్ యూనివర్సల్ పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఇస్మాయిల్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల మైదానంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 27,28 మరియు 29 తేదీలలో మెదక్ జిల్లా మనోహ రాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు యూనివర్సల్ పాఠశాల విద్యార్థి అల్లాడి ధనుష్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మొహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్ విద్యార్థిని అభినందించారు.

## మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి



**కమాన్ పూర్,తెలంగాణ దిశ :**కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి అని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ సిబ్బందికి సూచించారు. ఆయన కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ వాడల్లో పర్యటించారు. బాపూజీ నగర్ లోని మురికి కాలువలో మట్టితో పేరుకుపోయిందని దీనివల్ల నీటి ప్రవాహం వెళ్లక ఆ ప్రాంతంలో దుర్గంధం వెధ జల్లుతోంది. అని అని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రతి సమస్య తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తానని ఆయన అన్నారు. కాల్వలోని మట్టిని తొలగించేలా చర్యలు తీసుకుంటానని సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు.

# హాలిడే సీజన్‌లో అమెరికాను వణికిస్తున్న డెవిన్ మంచు తుపాను..

## 1,800 విమానాలు రద్దు




అమెరికాలో ప్రస్తుతం హాలిడే సీజన్ నడుస్తోంది. క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు సెలవులు ఉన్నాయి. దీనికి తోడు శీతాకాలం కావడంతో విపరీతంగా మంచు పడుతోంది. దీంతో ప్రజలు హాలిడేను ఎంజాయ్ చేసేందుకు ఇతర ప్రాంతాలకు తరలివెళ్తున్నాయి. అయితే, ఈ సెలవుల వేళ వింటర్ స్టార్మ్ బీభత్సం సృష్టిస్తున్నాయి. అమెరికాలోని ఈశాన్య రాష్ట్రాలను 'డెవిన్' అనే భారీ మంచు తుపాను అతలాకుతలం చేస్తోంది. క్రిస్మస్ పండుగ ముగిసిన వెంటనే విరుచుకుపడటంతో ప్రయాణ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. ఈ తుపాను కారణంగా దాదాపు 1,800కిపైగా విమానాలు రద్దయ్యాయి. 10 వేల విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ప్రకారం.. సాయంత్రం 4 గంటల సమయానికి దేశవ్యాప్తంగా 1,802 విమానాలు రద్దుకాగా, 22,349 ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్.కెన్నెడీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, లాగ్వార్డియా విమానాశ్రయం, డెట్రాయిట్ మెట్రోపాలిటన్ వేన్ కౌంటీ విమానాశ్రయం సహా ఈశాన్య, మిడ్‌వెస్ట్‌లోని విమానాశ్రయాల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జెట్‌బ్లూ ఎయిర్‌లైన్స్ ఒక్కటే తన షెడ్యూల్‌లో 22 శాతం అంటే సుమారు 225కు పైగా విమానాలను రద్దు చేసింది. ఇతర ప్రధాన విమానయాన సంస్థలు కూడా వందలాది సర్వీసులను నిలిపివేశాయి. డెల్టా ఎయిర్‌లైన్స్ 186 విమానాలను, రిపబ్లిక్ ఎయిర్‌వేస్ 155 విమానాలను, అమెరికన్ ఎయిర్‌లైన్స్ 96, యునైటెడ్ ఎయిర్‌లైన్స్ 82 విమానాలను రద్దు చేసింది. తుపాను ప్రభావం న్యూయార్క్ నగరంతో పాటు లాంగ్ ఐలాండ్, కనెక్టికట్, పెన్సిల్వేనియా, ఉత్తర న్యూజెర్సీ ప్రాంతాలపై అధికంగా ఉంది. జాతీయ వాతావరణ విభాగం సుమారు 2.3 కోట్ల మందికి వింటర్ స్టార్మ్ హెచ్చరికలు జారీ చేసింది. న్యూయార్క్ నగరంలో 4 నుంచి 8 అంగుళాల మంచు కురుస్తుందని, ఇతర ప్రాంతాల్లో అడుగు వరకు హిమపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈశాన్య ప్రాంతంలో చాలా వరకు మంచు, తుపాను హెచ్చరికలు జారీ చేసింది.

# బాధితు కుటుంబాలకు అండగా ఉన్న ఎమ్మెల్యే వస్త్ర వ్యాపారస్తులు



**గోదావరిఖని,తెలంగాణ దిశ :**శివాజీ నగర్ వస్త్ర వ్యాపారుల మరియు బుక్క దుకాణాల, ఫ్లవర్ మర్చంట్ దారుల పత్రికా సమావేశం శివాజీ నగర్ మున్సిపల్ కాంప్లెక్స్ లో గోదావరిఖని పట్టణ ప్రాంతంలోని శివాజీ నగర్‌కు చెందిన బట్టల వ్యాపారస్తులు ఈరోజు ఒక ప్రెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ తమకు అందించిన అభివృద్ధి, సహకారం, అలాగే ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చిన విధానాన్ని ప్రశంసించారు. వ్యాపారస్తులు మాట్లాడుతూ – ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎప్పుడూ, ఎవరికీ, ఎలాంటి అన్యాయం చేయలేదని స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా శివాజీ నగర్ ప్రాంతంలో రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి కోసం తమ షాపులు తొలగించాల్సి వచ్చినప్పటికీ, తమ జీవనాధారాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాకు పూర్తి న్యాయం చేశారని తెలిపారు. షాపులు తొలగించిన వెంటనే వ్యాపారస్తులు ఇబ్బందులు పడకుండా, షాపింగ్ కాంప్లెక్స్‌లో ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయించి మమ్మల్ని ఆదుకున్నారని, ఇది ఆయన ప్రజాప్రతినిధిగా చూపిన బాధ్యతాయుతమైన నాయకత్వానికి నిదర్శనమని వారు అన్నారు. అభివృద్ధి జరుగుతున్నా ప్రజల ఉపాధి దెబ్బతినకూడదన్న దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే పనిచేస్తున్నారని కొనియాడారు. అలాగే గోదావరిఖని పట్టణంలోని ప్రతి ఒక్క వ్యాపారస్తుడికి అండగా నిలుస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముందుంటారని వ్యాపారస్తులు స్పష్టంగా పేర్కొన్నారు. వ్యాపార వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకునే ప్రతి మంచి నిర్ణయంలో ఎమ్మెల్యే పాత్ర కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా శివాజీ నగర్ బట్టల వ్యాపారస్తులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధిని కొనసాగించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో బట్టల శివాజీ నగర్ బట్టల వ్యాపార సంఘం అధ్యక్షులు నమని సదయ్య, వంగ దేవేందర్, పి అంజయ్య, బూర్ల సతీష్, గోలి రంగన్న, ఆడెపు శెంకర్, ఎం రాజమల్లు, ఎం రమేష్, వంగ నవీన్, గజర్ల అరుణ్, కె సంపత్, టీ రాజమౌళి, మురళి, రాజమౌళి, సత్యం, ఎం శ్రీనివాస్, గట్టయ్య, బుక్క దుకాణ అధ్యక్షులు చింతల సదానందం ఫ్లవర్ మర్చంట్ అసోసియేషన్ మెంబర్ సతీష్ తదితరులుపాల్గొన్నారు.

# మేకపాటి స్థానంలో కొత్త నేత

**నెల్లూరు,తెలంగాణ దిశ :**జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా చాలా కుటుంబాలు అండగా నిలిచాయి. ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గం నేతలు తమ సొంత పార్టీలను వదిలి జగన్మోహన్ రెడ్డి వెంట అడుగులు వేశారు. కానీ ఆ పార్టీలో అనుకున్న స్థాయిలో గుర్తింపు సాధించుకోలేకపోయారు. దీంతో ఒక్కొక్కరు బయటకు వెళ్ళిపోయారు. ఇప్పుడు మరో పొలిటికల్ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అటు జగన్మోహన్ రెడ్డి సైతం ఆ ఫ్యామిలీని లైట్ తీసుకోవడంతో ఇక పార్టీలో ఉండడం భావ్యం కాదని భావిస్తున్నట్లు సమాచారం. వారి స్థానంలో ప్రత్యామ్నాయ నేతను బరిలోదించేందుకు అప్పుడే అన్వేషణ ప్రారంభించారట జగన్మోహన్ రెడ్డి. దీంతో ఆ ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు పరిమితమైంది. ఎన్నికల ముంగిట ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని చూస్తోంది. కాంగ్రెస్ పార్టీని విభేదించి జగన్మోహన్ రెడ్డి సొంతంగా పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. ఆ సమయంలోనే నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి ఫ్యామిలీ చేరింది. మేకపాటి రాజమోహన్ రెడ్డి సీనియర్ పొలిటీషియన్. 1989 నుంచి ఆయన ఎంపీ గానే పోటీ చేస్తూ గెలుస్తూ వచ్చారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు ఎంపీ పదవిని వదులుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. 2012 ఉప ఎన్నికల్లో గెలిచారు కూడా. 2014 ఎన్నికల్లో సైతం ఆయనే సత్తా చాటారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి. అయితే 2019 ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాల నుంచి పక్కకు తప్పుకున్నారు. ఆయన బదులు కుమారుడు గౌతమ్ రెడ్డి రంగంలోకి వచ్చారు. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహిత నేత గౌతమ్ రెడ్డి. ఆయన వల్లే ఆ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరింది. 2019 ఎన్నికల్లో గౌతంరెడ్డి అసెంబ్లీకి పోటీ చేసి గెలిచారు. జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్నారు. అయితే 2022లో చనిపోయారు గౌతమ్ రెడ్డి. ఆయన స్థానంలో తమ్ముడు విక్రమ్ రెడ్డి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ జగన్ మంత్రిగా అవకాశం ఇవ్వలేదు. అప్పటినుంచి మేకపాటి ఫ్యామిలీలో ఒక రకమైన అసంతృప్తి ఉన్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు మేకపాటి రాజమోహన్ రెడ్డి సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. దీంతో మేకపాటి రాజమోహన్ రెడ్డి తో పాటు ఆయన కుమారుడు విక్రమ్ రెడ్డికి టికెట్ ఇచ్చారు జగన్. అయితే నెల్లూరు జిల్లాలో నేతలంతా బయటకు వెళ్లిపోవడంతోనే జగన్ మేకపాటి ఫ్యామిలీకి రెండో టిక్కెట్ కల్పించారు. కానీ 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రాజమోహన్ రెడ్డి కి ప్రాధాన్యత తగ్గించారు జగన్మోహన్ రెడ్డి. ఈ నేపథ్యంలో వ్యాపారాలు పై దృష్టి పెట్టింది మేకపాటి ఫ్యామిలీ. ఇటీవల నెల్లూరు వచ్చిన రాజమోహన్ రెడ్డి పార్టీ అధినేత తీరు మార్చుకోవాలని సూచిస్తూ విలువైన సలహాలు ఇచ్చారు. అయితే దీనిని సానుకూలంగా తీసుకోకుండా ప్రతికూలంగా తీసుకున్నట్లు తెలుస్తోంది జగన్మోహన్ రెడ్డి. అందుకే ఆయన స్థానంలో టిడిపిలో ఉన్న ఒక బడా నేతను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం టిడిపిలో ఎంపీగా ఉన్న ఓ నేతను నెల్లూరుకు రప్పించి ఎంపీగా పోటీ చేయించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అతని కుమారుడికి అసెంబ్లీ టికెట్ ఇస్తానని కూడా ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. మొత్తానికైతే ఈ పరిస్థితులు చూస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ సీనియర్ నేత దూరమైనట్టే.

# రహస్య జీవోల సంగతేంటీ

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో ప్రభుత్వ ఉత్తర్వుల గోప్యతపై హైకోర్టు మరోసారి సీరియస్ అయ్యింది. అన్ని జీవోలు, సర్క్యులర్లు, నోటిఫికేషన్లను అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజలకు తెలియాల్సిన నిర్ణయాలను దాచిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. అయితే, ప్రభుత్వాలు మారుతున్నా జీవోలను పబ్లిక్ డొమైన్ లో పెట్టకుండా దాచిపెట్టే సంప్రదాయం మాత్రం మారడం లేదు. గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో మొదలైన .

ఈ బ్లాంక్ నంబర్ల సంస్కృతి, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోనూ కొనసాగుతుండటం పారదర్శకతపై పెద్ద ప్రశ్నగా మిగిలింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జీవోల గోప్యత గరిష్ట స్థాయికి చేరిందని చెప్పవచ్చు. ముఖ్యంగా భూ కేటాయింపులు, నిధుల మళ్లింపు, వివాదాస్పద నిర్ణయాలకు సంబంధించిన వేలాది జీవోలను ఆన్‌లైన్ లో అందుబాటులో ఉంచకుండా 'కాన్ఫిడెన్షియల్' కేటగిరీలో దాచేశారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఇది చీకటి పాలన అని, తాము అధికారంలోకి వస్తే ప్రతి జీవోను ప్రజల ముందు ఉంచుతామని హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మరీ ఆశాజనకంగా ఏమీ లేదని గణాంకాలు చెబుతున్నాయి. తాజా గణాంకాల ప్రకారం, గత 13 నెలల్లో విడుదలైన 19,000 పైచిలుకు జీవోలలో కేవలం 17-18 శాతం మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. అంటే దాదాపు 82 శాతం జీవోలు ఇంకా రహస్య ఫోల్డర్లలోనే మగ్గుతున్నాయి. గత ప్రభుత్వంలో 50-60 శాతం దాచిపెట్టేవారని అనుకుంటే, ప్రస్తుత గణాంకాలు అంతకంటే ఎక్కువగా ఉండటం విస్మయానికి గురిచేస్తోంది. బదిలీలు, ఆర్థిక వ్యయం వంటి అంశాలను ప్రజల కంట పడకుండా ఉంచేందుకు రహస్య జీవోల అస్త్రాన్ని ప్రభుత్వాలు వాడుకుంటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. సమాచార హక్కు చట్టం సెక్షన్ 4 ప్రకారం, ప్రభుత్వాలు తమ నిర్ణయాలను స్వచ్ఛందంగా బహిర్గతం చేయాలి. కానీ తెలంగాణలో మాత్రం జీవో కాపీ కావాలంటే కోర్టులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక ప్రజా ధనం, ప్రజా ప్రయోజనం ముడిపడి ఉంటాయి. అటువంటప్పుడు ఆ నిర్ణయాలను దాచాల్సిన అవసరం ఏమిటి అనే ప్రశ్న సామాన్యుడిలో ఉదయిస్తోంది. పారదర్శకత అనేది కేవలం ఎన్నికల నినాదంగానే మిగిలిపోతుందా అని పౌర సమాజం నిలదీస్తోందిహైకోర్టు ఆదేశాల నేపథ్యంలోనైనా ప్రస్తుత ప్రభుత్వం తన తీరు మార్చుకుంటుందా అనేది వేచి చూడాలి. గత ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతూ అధికారంలోకి వచ్చిన వారు, అవే తప్పులను కొనసాగించడం అంటే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడమే అవుతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. మరి ప్రభుత్వం అన్నింటినీ పబ్లిక్ కు అందుబాటులో ఉంచుతుందా?

# మళ్లీ యూరియా కష్టాలు మొదలు

## చల్లటి చలిలో క్యూలు కడుతున్న రైతులు



**వరంగల్,తెలంగాణ దిశ :**ఎరువుల కష్టాలు తీరడం లేదు. యాప్ వచ్చినా యూరియా కష్టాలు షరామామూలు అన్నట్లుగా సాగుతున్నయి. చల్లని చలిలో రైతులు క్యూలో చెప్పులు, కర్రలు పెట్టి పడిగాపులు పడుతున్నారు. పలు గ్రామాల్లో రైతులు ప్రభుత్వ తీరుపై మండిప డుతున్నారు. యూరియా ఇప్పించండని వేడుకుంటున్నారు. వానకాలంలో యూరియా కోసం గంటల తరబడి క్యూలోనే ఉన్న అన్నదాతలకు 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్'తో చిక్కుల్లోకి నెట్టింది. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాల్సింది పోయి, ఎరువుల కష్టాలను మరింత ఎక్కువ చేసేలా రూపొందించిన యాప్ అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను ప్రారంభించిన తొలిరోజునే పనిచేయకపోవడం గమనార్హం. దీంతో రైతులకు యాసంగిలో కష్టాలు తప్పేలా లేవనే వాదనలు వినిపిస్తున్నాయి. అసలే అంతంత మాత్రం చదువులతో సేద్యం చేసుకుంటున్న రైతన్నకు మొబైల్ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవాలంటే కత్తి మీద సాములాంటిదేనని పేర్కొంటున్నారు. గతంలో ఇచ్చినట్లే ఎరువులను పాత పద్ధతిలోనే ఇవ్వాలని రైతులు కోరుతుతన్నారు. ఫోన్ల గురించి మాకు తెలియదు. మేము ఇప్పటికీ చిన్న ఫోన్లనే వాడుతున్నం. ఎప్పుడు, ఎలా బుక్ చేసుకోవాలో మాకు తెలియదు. వానకాలంలో ఇచ్చినట్లు గోదాంలో పైసలు కట్టి తీసుకపోయినట్లు ఇస్తే బాగుంటుందని సూచిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ చాలా మంది రైతుల వద్ద ఆండ్రాయిడ్ ఫోన్లు లేవు. ఇప్పటికీ కీ ప్యాడ్ ఫోన్లనే ఉపయోగిస్తున్నారు. ఒకవేళ ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్నా యాప్‌లో ఎరువులు బుక్ చేయడం , ఓటీపీలు చెప్పడంపై ఏ మాత్రం అవగాహన లేదు. ఈసారి యాసంగికి కూడా కష్టాలు తప్పేలా లేవని రైతులు ఆందోళన చెందుతున్నారు. చాలా మంది రైతులకు ఎరువుల షాపుల పేర్లు కూడా తెలియని పరిస్థితి. యాప్‌లో ఎరువులను బుక్ చేసుకుంటే ఊరు, దుకాణం పేరు నమోదై ఉంటుంది. ఏ షాపు పేరు బుక్ చేస్తే అదే దుకాణానికి వెళ్లి ఐటీ నంబర్ చెబితేనే ఎరువులు ఇస్తారు. లేకపోతే ఎరువులు తీసుకోవడం కుదరదు. అది 15 రోజులు దాటితే ఎరువుల బుకింగ్ క్యాన్సిల్ అవుతుంది. ఇలాంటి సమస్యలను రైతులు ఎలా అధిగమిస్తారని, లేక పాత పద్ధతిని ఎంచుకుంటారా అనేది వేచిచూడాలిమరి. పంటల వివరాలు నమోదు చేసుకొని రైతులకు సాగుపై అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ శాఖకు ప్రభుత్వం కొత్త టాస్క్ అప్పజెప్పింది. యాప్‌లపై అవగాహన లేని రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ విస్తీర్ణాధికారులదే. డీలర్ షాపుల వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి యాప్‌లపై అవగాహన కల్పించాలని చెప్పడంతో అధికారులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఇప్పటికే ఏఈవోలకు జిల్లా అధికారులు అవగాహన కల్పించే పనిలో పడ్డారు. మారుమూల గ్రామాల్లో రైతులకు అసలు సమాచారం చేరుతుందా, ఆ గ్రామాలకు ఏఈవోలు వెళ్తారా అనేది పెద్ద ప్రశ్న. కామారెడ్డి జిల్లాలో 4 లక్షల 4 వేల 525 ఎకరాలు రైతులు సా గుచేస్తున్నట్లు వ్యవసాయ శాఖ వద్ద లెక్కలు ఉన్నాయి. దీంతోపాటు 40 వేల మంది కౌలు రైతులు కూడా సాగుచేస్తున్నట్లు అంచనా వేశారు. యాసంగి పంటలకు సకాలంలో రైతులకు ఎరువులు అందుతాయో లేదా చూడాల్సిందే మరి.

# జిల్లాలో 40కి కిలో టమాటా

**అనంతపురం,తెలంగాణ దిశ:** జిల్లాలో టమోటా ధరలు ఆశాజనకంగా పలుకుతున్నాయి. వారం రోజులుగా కక్కలపల్లి టమోటా మార్కెట్లో కిలో గరిష్ఠ ధర రూ.40కిపైగానే పలుకుతున్నాయి. గరిష్ఠ ధర రూ.46 పలికింది. దిగుబడులు తగ్గిపోవడమే ధరల పెరుగుదలకు కారణమన్న అభిప్రాయాలు మార్కెట్ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. జిల్లా నుంచి ఎగుమతి అయ్యే ప్రాంతాల్లోనూ టమోటా దిగుబడులు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రస్తుతం టమోటాకు ధర పలుకుతున్నట్లు తెలుస్తోంది. కక్కలపల్లి మార్కెట్‌కు రెండు, మూడు వేల బాక్సులకు మించి దిగుబడులు రావట్లేదు. గతంలో ఒక్కో మండీకి పదివేలకుపైగానే టమోటా బాక్సులు వచ్చేవి. మార్కెట్‌కు 1,350 టన్నుల కాయలు మాత్రమే వచ్చాయి. కిలో గరిష్ఠంగా రూ.46తో అమ్ముడుపోయాయి. కనిష్ఠంగా రూ.20 పలుకగా.. సరాసరి రూ.34తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి తెలిపారు.

# భారీగా పెరిగిన బంగారం ధరలు

## రెండున్నర లక్షలకు చేరిన కిలో వెండి



**హైదరాబాద్,తెలంగాణ దిశ :**వెండి, బంగారం ధరలు మరోమారు భారీగా పెరిగా యి. వరుసగా రోజూ వేలల్లో పెరుగూత పోతున్నాయి. తాజాగా కిలో వెండి ధర రూ.2.50 లక్షలకు చేరింది. నెల రోజుల్లోనే దాదాపు రూ.80 వేలు పెరగడం గమనార్హం. 10 గ్రాముల బంగారం 24క్యా రెట్ల ధర రూ.1.43లక్షలు, 22 క్యారెట్లధర రూ.1.31 లక్షలుగా ఉంది. అమెరికాలో ద్రవ్యోల్బణం అంచనాల కంటే తగ్గిన నేపథ్యంలో, తదుపరి సమీక్షలోనూ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధిస్తుందనే అంచనాలు పెరిగాయి. ఆర్థిక అనిశ్చితులు తొలగకపోవడంతో, సుస్థిరమనే భావనతో విలువైన బంగారం, వెండి పైకి పెట్టుబడులు తరలివస్తూనే ఉన్నాయి. గిరాకీకి తగ్గట్లు వెండి సరఫరా లేదని, అందువల్ల ధరలు పెరుగుతాయనే అంచనాలను దృష్టిలోపెట్టుకొని ఎక్కువమంది వెండిపై పెట్టుబడులు పెడుతున్నారని విశ్లేషకులు చెబు తున్నారు. ఇక ఈ ఏడాది ఇప్పటికే పుత్తడి ధర దాదాపు 70 శాతానికి పైగా ఎగబాకింది. 1979 తర్వాత ఇదే అతిపెద్ద వార్షిక లాభమని నిపుణులు చెబుతున్నారు. 2026 ప్రారంభంలోనూ ఈ లోహాల ధరల పరుగు కొనసాగొచ్చని అంచనా వేశారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి.

# మటన్ ఎక్కువగా తింటున్నారా...!

ఎర్ర మాంసం పోషకాలతో సమృద్ధిగా ఉన్నప్పటికీ దానిని అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన మాంసాలు ఆరోగ్య సమస్యలు తెస్తాయి. ఇటీవలి పరిశోధనలు ఇది గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్,

క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరించాయి. మటన్ అంటే చాలామందికి ఇష్టమైన ఆహారం. దాని రుచి, పోషకాల కారణంగా దీనిని ఎక్కువగా తింటుంటారు. కానీ ఎర్ర మాంసాన్ని దానిని అతిగా తీసుకుంటే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల జరిగిన కొన్ని పరిశోధనలు

ఈ విషయంలో మరింత ఆందోళన కలిగించే విషయాలను వెల్లడించాయి. గొడ్డు మాంసం, దూడ మాంసం, పంది మాంసం, గొర్రె, మేక మాంసం వంటి జంతువుల నుండి వచ్చే మాంసాన్ని ఎర్ర మాంసం అంటారు. దీనికి ఎరుపు రంగు రావడానికి కారణం మయోగ్లోబిన్ అనే ప్రోటీన్. ఎర్ర మాంసంలో విటమిన్ బి12, ఐరన్, జింక్, బి-విటమిన్లు వంటి ఎన్నో ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇది శరీరానికి సులభంగా లభించే అధిక-నాణ్యత ప్రోటీన్‌కు కూడా మంచి మూలం. సుమారు 28 గ్రాములు మాంసంలో 7 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అందుకే ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా దీనిని అప్పుడప్పుడు తీసుకోవడం మంచిది. పోషకాలు ఉన్నప్పటికీ ఎర్ర మాంసాన్ని వారానికి ఒకసారి మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన మాంసాలైన హామ్, బేకన్, సలామీ వంటి వాటిలో సంతృప్త కొవ్వులు, సోడియం ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతాయి. గుండె జబ్బులు: ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం పరిశోధన ప్రకారం.. రోజుకు 50 గ్రాముల ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసం తినేవారిలో గుండె జబ్బుల ప్రమాదం 18 శాతం పెరుగుతుంది. డయాబెటిస్: ది లాన్సెట్ డయాబెటిస్ అండ్ ఎండోక్రినాలజీ పత్రికలో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. రోజుకు రెండు ముక్కల హామ్ వంటి ప్రాసెస్ చేసిన మాంసం తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 15 శాతం పెరుగుతుంది. కొలెస్ట్రాల్: ఎర్ర మాంసం శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని మరింత పెంచుతుంది. క్యాన్సర్: ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎర్ర మాంసాన్ని గ్రూప్ 2ఎ క్యాన్సర్ కారకంగా వర్గీకరించింది. ముఖ్యంగా ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసం, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్‌లతో ముడిపడి ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఎర్ర మాంసం పోషకాలను అందిస్తున్నప్పటికీ దానిని మితంగా మాత్రమే తీసుకోవడం మంచిది. మటన్ అంటే చాలామందికి ఇష్టమైన ఆహారం. దాని రుచి, పోషకాల కారణంగా దీనిని ఎక్కువగా తింటుంటారు. కానీ ఎర్ర మాంసాన్ని దానిని అతిగా తీసుకుంటే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల జరిగిన కొన్ని పరిశోధనలు ఈ విషయంలో మరింత ఆందోళన కలిగించే విషయాలను వెల్లడించాయి. ప్రాసెస్ చేసిన మాంసాలను వీలైనంత వరకు దూరం పెట్టాలి. ఆరోగ్యకరమైన జీవితం కోసం సమతుల్య ఆహారం తీసుకోవడం, తాజా మాంసాన్ని ఎంచుకోవడం, శారీరక శ్రమ చేయడం అవసరం.

# సినిమా



# నటిస్తున్నానంతే.. భయపడకు



శారీరకంగా ఎన్ని రకాల సమస్యలు ఉన్నా అనుకున్న సమయానికి షూటింగులకు హాజరు కావాల్సిన పరిస్థితి సినిమా వాళ్లది. ముఖ్యంగా ఈ విషయంలో కథానాయికలు బాగా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. తాజాగా ఓ బిడ్డకు జన్మినిచ్చిన బాలీవుడ్ భామ కియారా ఆద్వానీ ఈ విషయంపై ఆసక్తికరంగా మాట్లాడారు. 'నాకు ప్రెగ్నెన్సీ ఎప్పుడు ఖరారైంది? షూటింగులను ఎలా మేనేజ్ చేశాను? అనే విషయాలపై చాలామందికి పలు అనుమానాలున్నాయి.

వారందరికీ క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నా. గర్భందాల్చిన ఏడో నెల వరకూ నేను నటిస్తూనే ఉన్నా. ఈ విషయం నా దర్శక, నిర్మాతలకు మాత్రమే తెలుసు. షాట్ ముగియగానే కారవాన్‌లోకి వెళ్లి, కడుపులో ఉన్న నా బిడ్డతోమాట్లాడేదాన్ని. 'కేవలం నటిస్తున్నానంతే.. భయపడకు' అంటూ నా బిడ్డకు భరోసా ఇచ్చేదాన్ని. 'వార్2'లో బికినీ సీన్‌పై కూడా చా లా వార్తలొచ్చాయి.

ఆ టైమ్‌లో నేను ప్రెగ్నెంట్ కాబట్టి, ఏఐ ద్వారా ఆ సీన్స్ మేనేజ్ చేశారని చాలా మంది రాశారు. అందులో ఏ మాత్రం నిజం లేదు. ఆఫిజిక్ నాదే. బికినీ ఫిజిక్ కోసం కఠోరమైన క్రమశిక్షణ పాటిస్తే ఆ రూపం వచ్చింది. అయితే.. ఆ సీన్స్ తీసేటప్పుడు నేను రెండో నెల గర్భిణిని. కాబట్టే తేడా కనిపించలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కియారా అద్వానీ. ప్రస్తుతం 'కేజీఎఫ్'ఫేం యష్ 'టాక్సిక్' సినిమాలో ఆమె కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

# ఎన్టీఆర్, నీల్ సినిమాలో తల్లిగా కాజోల్





అగ్ర హీరో ఎన్టీఆర్ నటిస్తున్న పీరియాడిక్ పానిండియా యాక్షన్ డ్రామా 'డ్రాగన్'(వర్కింగ్ టైటిల్). ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే గుర్తుండిపోయేలా ఈ సినిమాను దర్శకుడు ప్రశాంత్‌నీల్ తెరకెక్కిస్తున్నారని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో ఎన్టీఆర్ పాత్ర నెవర్ బిఫోర్ అనే స్థాయిలో ఉంటుందని తెలుస్తున్నది. కథ డిమాండ్ మేరకు ఈ సినిమా కోసమే భారీగా బరువు తగ్గారు తారక్. ఇప్పటివరకూ కర్ణాటకలోనూ విదేశాల్లోనూ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ప్రస్తుతం భాగ్యనగరంలో చిత్రీకరణ జరుగుతున్నది. 1969 కాలంలో చైనా, బూటాన్, ఇండియా సరిహద్దు ప్రాంతాల నేపథ్యంలో ఈ కథ సాగుతుందని, తల్లి సెంటిమెంట్ ఈ సినిమాకు ప్రధాన బలమని, తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఇందులో ఎన్టీఆర్ తల్లిగా సీనియర్ బాలీవుడ్ నటి కాజోల్ నటిస్తున్నారని, అలాగే మలయాళ నటుడు టివినో థామస్ కీలక పాత్రలో కనిపించి అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తారని మేకర్స్ చెబుతున్నారు. రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈచిత్రానికి సమర్పణ: ఎన్టీఆర్ ఆర్ట్స్.

# మీనా కూతురు నైనిక ఫొటో వైరల్



సీనియర్ నటి మీనా తన వ్యక్తిగత జీవితం విషయంలో, ముఖ్యంగా తన కూతురు నైనిక ప్రైవసీ విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటారో అభిమానులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలనటిగా 'తేరి' (తెలుగులో పోలీసోడు) సినిమాతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న నైనిక, ఆ తర్వాత వెండితెరపై చాలా అరుదుగా మాత్రమే కనిపించింది. తన కూతురు సాధారణ జీవితం గడపాలని, చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని మీనా తీసుకున్న నిర్ణయమే దీనికి కారణం. ఇంతటి జాగ్రత్తలు తీసుకుంటున్న సమయంలో, తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక ఫొటో మీనా అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. క్రిస్మస్ సందర్భంగా మీనా పక్కన నైనిక నిలబడి ఉన్నట్లు కనిపిస్తున్న ఆ ఫొటో నెట్టింట విస్తృతంగా షేర్ అవుతోంది. దీంతో "ఇన్ని రోజులు బయటకు రానివ్వని నైనిక ఫొటో ఇప్పుడు ఎలా లీక్ అయ్యింది?" అనే సందేహాలు మొదలయ్యాయి. నిశితంగా పరిశీలిస్తే, ప్రస్తుతం వైరల్ అవుతున్న ఫొటో ఒరిజినల్ కాదని, అది పూర్తిగా ఎడిట్ చేసిన ఫేక్ పిక్ అని స్పష్టమవుతోంది. మీనా విడిగా దిగిన ఒక తాజా ఫొటోను, నైనికకు సంబంధించిన పాత ఫొటోతో కలిపి ఎవరో కావాలని ఎడిట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

ఇద్దరి హెయిర్ స్టైల్, లైటింగ్, ఫొటో క్వాలిటీ తేడాగా ఉండటం వల్ల ఇది ఫేక్ అన్న విషయం ఇట్టే అర్థమవుతోంది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఆ ఫొటోను షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నైనికదని చెప్పుకుంటున్నా, అది నిజమైన అకౌంటా? ఫేక్ అకౌంటా? అన్న దానిపై కూడా స్పష్టత లేదు. మీనా స్వయంగా బాలనటిగా కెరీర్ ప్రారంభించిన వ్యక్తి. షూటింగ్‌లు, సినిమా వాతావరణం కారణంగా తన బాల్యాన్ని, చదువును పూర్తిగా ఆస్వాదించలేకపోయానని ఆమె పలుమార్లు చెప్పుకొచ్చారు. అదే పరిస్థితి తన కూతురికి రాకూడదనే గట్టి నిర్ణయంతోనే నైనికను మీడియా, సోషల్ మీడియాకు దూరంగా ఉంచుతున్నారు. నైనిక పుట్టినరోజులకైనా, ప్రత్యేక సందర్భాల్లోనైనా మీనా షేర్ చేసే ఫొటోలు అన్నీ పాతవే తప్ప, తాజా ఫోటోలు ఎప్పుడూ బయటపెట్టలేదు. ఇటీవల ఒక పెళ్లి వేడుకలో తీసిన గ్రూప్ ఫోటోలో మాత్రమే నైనిక కనిపించింది కానీ, సోలో ఫోటోలు మాత్రం ఎక్కడా విడుదల కాలేదు.

## సినీ నేపథ్యం లేకుండానే ఇండస్ట్రీలోకి..

# ఛాంపియన్'తో కొత్త ప్రయాణం



మలయాళ చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి అనస్వర రాజన్ తాజాగా 'ఛాంపియన్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆమె పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన పేరు 'అనస్వర'కు "నాశనం లేనిది" లేదా "అనంతమైనది" అనే అర్థం ఉందని తెలిపింది. అలానే తెలుగు ప్రేక్షకులపై ప్రశంసలు కురిపించిం ది. "తెలుగు ప్రేక్షకులు మంచి సినిమా, మంచి నటనను ఎప్పుడూ ఆదరిస్తారు. ఆ స్వీకరణ ఎంతో ప్రత్యేకం" అని చెప్పింది. 2019లో విడుదలైన మలయాళ చిత్రం 'తన్నీర్ మతన్ దినంగల్' ద్వారానే తెలుగు ప్రేక్షకుల ప్రేమను పొందానని, అప్పటి నుంచే తెలుగు సినిమాల్లో నటించాలని ఆశపడ్డానని పేర్కొంది. 'ఛాంపియన్' చిత్రం సాధారణ ప్రేమకథలకు భిన్నంగా ఉంటుందని, ఇందులో తాను పోషించిన చంద్రకళ పాత్ర తనకు కొత్త సవాలుగా నిలిచిందని అనస్వర వెల్లడించింది. ఎనిమిదో తరగతిలోనే తన తొలి సినిమా ఆడిషన్‌కు హాజరై, ఎలాంటి నటనా అనుభవం లేకుండానే ఎంపిక కావడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని గుర్తు చేసుకుంది. కేరళ లోని ఓ చిన్న గ్రామం నుంచి సినీ నేపథ్యం లేకుండానే ఇండస్ట్రీలోకి వచ్చినట్లు తెలిపినఅనస్వర, ఆడిషన్లకువెళ్లడంలోతన అక్క సహకరిం చిందని, తల్లిదండ్రుల మద్దతే తన బలమని చెప్పింది. సినిమా రంగం తనను నటిగా మాత్రమే కాకుండా వ్యక్తిగా కూడా ఎదగనిచ్చిందని ఆమె పేర్కొంది. నటన ద్వారా లభించే అడ్రినలిన్ రష్ డబ్బు, కీర్తికంటే ఎక్కువ సంతృప్తినిస్తుందని చెప్పిన అనస్వర, ప్రశంసలతో పాటు విమర్శలను కూడా స్వీకరించే స్థాయికి తాను చేరుకున్నానని తెలిపింది. అలాగే అల్లు అర్జున్ తనకు ఇష్టమైన తెలుగు హీరో అని, తెలియకుండానే తెలుగు సినిమాలపై అభిమానం పెరిగిందని చెప్పడం విశేషం. 'ఛాంపియన్'తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన అనస్వర రాజన్,తన ప్రయాణం ఇక్కడితో ఆగదని, మంచి పాత్రలతో మరింత ముందుకు వెళ్లాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

# శర్వానంద్ చేతుల మీదుగా 'కాగితం పడవలు' టీజర్ లాంచ్..




టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ తాజాగా 'కాగితం పడవలు' చిత్ర టీజర్‌ను లాంచ్ చేసిచిత్ర యూనిట్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశారు.ఎంజీఆర్ తుకారాందర్శకత్వంలో వర్ధన్, కృష్ణప్రియ జంటగా నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్ మరియు నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్లపై కీర్తన నరేష్, టి.ఆర్. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప అత్యున్నత నిర్మాణ విలువలతో నిర్మించారు. టీజర్ విడుదల సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. ఎలాంటి సినీ నేపథ్యం లేకపోయినా ప్యాషన్‌తో సినిమా తీసిన దర్శకుడు తుకారాంను అభినందించారు. టీజర్ చాలా నిజాయితీగా, ఆసక్తికరంగా ఉందని, హీరో వర్ధన్ తన మొదటి సినిమా అనిపించకుండా అదుతేంగా నటించాడని ప్రశంసించారు. "ప్రేమ నిప్పులాంటిది.. అది జీవితానికి వెలుగునిచ్చే దీపంఅవ్వచ్చు లేదా దహించే కార్చిచ్చు కావచ్చు" అనే డైలాగ్‌తో సాగిన ఈ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హీరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, హార్ట్ టచింగ్ ఎమోషన్స్, %ూ×ూ%. నౌఫల్ రాజా అందించిన నేపథ్య సంగీతం మరియు రుద్రసాయి విజువల్స్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం. హిమ బిందు పర్యవేక్షణలో రూపొందిన ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలోవిడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన పబ్లిసిటీ పనులను పీఆర్వో తేజస్వి సజ్జా నిర్వహిస్తున్నారు.

# త్రిష కెరియర్ ను 'విశ్వంభర' పరిగెత్తిస్తుందా?



త్రిష .. దాదాపు పాతికేళ్ల కెరియర్ ను చూసిన నాయిక. తెలుగు .. తమిళ భాషల్లో స్టార్ డమ్ ను చూసిన బ్యూటీ. అలాంటి త్రిషకి ఆ మధ్య కాలంలో అవకాశాలు తగ్గుతూ వెళ్లాయి. ఆ సమయంలో ఆమె నాయికా ప్రధానమైన కథలను చేస్తూ వెళ్లింది. ఆ క్రమంలో 'రాంగీ' 'ది రోడ్' '96' వంటి సినిమాలు ఆమె కెరియర్ ను మరికాస్త ముందుకు నడిపించాయి. ఈ నేపథ్యంలోనే త్రిషను సినిమా ఫంక్షన్ కి సంబంధించిన ఒక వేదికపై చూసి అందరూ షాక్ అయ్యారు. అందుకు కారణం గతంలో కంటే ఆమె ఇప్పుడు మరింత గ్లామరస్ గా ఉండటమే. త్రిష గురించి .. ఆమె గ్లామర్ గురించి సోషల్ మీడియాలో సందడి సాగింది. దాంతో ఆమెకి మళ్లీ పెద్ద బ్యానర్ల నుంచి .. సీనియర్ స్టార్స్ సినిమాల నుంచి కాల్స్ వెళ్లడం మొదలైంది. అలా ఆమె రజనీకాంత్ కమల్ వంటి సీనియర్ స్టార్స్ సరసన..విజయ్ – అజిత్ వంటి స్టార్స్ జోడీగా మెరిసింది. గ్లామర్ పరంగా త్రిష ఆ సినిమాలకి చాలా హెల్ప్ అయింది. కానీ ఆ సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడం ఆమె అభిమానులను నిరాశ పరిచింది. ఈ క్రమంలోనే తమిళంలో ఆమె సూర్య సినిమా 'కరుప్పు'లో నటిస్తోంది. ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్న .

ఈ సినిమాకి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక తెలుగులో ఆమె చిరంజీవి సరసన 'విశ్వంభర'లో కనిపించనుంది. ఈ రెండు సినిమాలు వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఈ వయసులోను గ్లామర్ పరంగా మంచి మార్కులు కొట్టేసిన త్రిషకు ఇప్పుడు ఒక పెద్ద హిట్ అవసరం. ఆమె కోరుకుంటున్న విజయాన్ని 'విశ్వంభర' అందిస్తుందా? ఆమె కెరియర్ ను పరిగెత్తిస్తుందా? అనేది చూడాలి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215